19-2Pg1exHMNWJQE.qxd:19-2Pg1exHMNWJQE.qxd 19/02/26 11:48 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం
: fb.com/vaartha Digital
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 19 పేజీలు: 08+4 వెల: 6.50

బంగ్లా కొత్త అధ్యక్షుడిగా యూనస్!
శ్రీలంకలో ఎంపీల పెన్షన్లు రద్దు
2లో

ఇక నాలుగుసార్లు ఓటర్ల నమోదు

పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న మంత్రి కందుల దుర్గేష్

పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం
కేంద్రచట్టంతో అనుసంధానం చేస్తూ చరిత్రాత్మక నిర్ణయం
అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఇక ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో నేడుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026ఖికు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు. బిల్లులోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటుహక్కు పొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునే వారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరోఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1,ఏప్రిల్ 1, జూలై 1, మరియు అక్టోబర్ 1)ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్రచట్టం ఇప్పటికే ఈ నాలుగు >>2

బుధవారం విశాఖ తీరంలో జరిగిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు తదితరులు

తీరప్రాంత భద్రతలో నౌకాదళం కీలకం

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
రివ్యూలో పాల్గొన్న వివిధ దేశాల నౌకలు
హాజరైన గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ తదితరులు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 18: దేశ తీరప్రాంత ప్రయోజనాలు పరిరక్షించడంలో నావికాదళానికి కీలక పాత్ర అని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. సముద్ర వాణిజ్యంలో కూడా మన నేవీ >>2

మరింత నాణ్యతతో తిరుమల లడ్డూలు

ఆవు నెయ్యి కొనుగోలు పారదర్శకం
800 కి.మీ పరిధిలోనే నెయ్యిసేకరణ
నిబంధనల మేరకే డెయిరీలకు టెండర్లు

తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూలకు అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు పారదర్శకంగా నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తిరుమలకు 2024 సెప్టెంబర్ నుండి కర్నాటక నందిని డెయిరీ ఆవునెయ్యి సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. నెయ్యి తరలించే ట్యాంకర్లకు తాళాలు సీల్ వేయడంతోబాటు జిపిఎస్ విధానం అమలుచేస్తున్నారు. అదేగాక గతంలో 2019-2024 మధ్య కాలంలో నెయ్యిసరఫరాకు నిబంధనలు మార్చి టెండర్లు కేటాయించిన విధానాన్ని రద్దుచేసిన ప్రస్తుత టిటిడి బోర్డు, అధికారులు నెయ్యిసరఫరా చేసేందుకు గతంలో 1,500కిలోమీటర్ల పరిధిలో డెయిరీలకు అనుమతించి సేకరణ చేసేలా చూశారు. ఇప్పుడు ఆ విధానంలో కూడా మార్పుచేసి ఆ పరిధిని 800 కిలోమీటర్లకు తగ్గించారు. ఈ పరిధిలో ఉన్న అన్ని అర్హతలు ఉన్న నిబంధనల మేరకు నెయ్యి సరఫరా చేసే డెయిరీలకు మాత్రమే అనుమతులు ఇచ్చినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. తిరుమల లడ్డూల నాణ్యత,పవిత్రతను కాపాడటానికి బోర్డు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.2024 సంవత్సరానికి ముందు శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత,రుచిపై వచ్చిన విమర్శలు, భక్తుల అనుమానాలను పరిగణనలోనికి తీసుకుని ప్రస్తుతం టిటిడి నెయ్యికొనుగోళ్ళలో భారీ మార్పులు చేపట్టిందని తెలిపారు. 2024-2025 మధ్య కాలంలో గుత్తాధిపత్యానికి తావివ్వకుండా ఏడు విడతలుగా టెండర్లు నిర్వహించి, పారదర్శకంగా మొత్తం >>2

37 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి18: రాజ్యసభ స్థానాల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది. మహారాష్ట్రలో 7(భగవత్ కిషన్‌రావు,ఫౌజియా తహసీన్,ప్రియాంక విక్రమ్,శరత్‌చంద్ర గోవిందరావు, మోహన్ పాటిల్,రజనీ అశోక్‌రావు, రాందాస్ అతవాలా), ఒడిశా 4(మమతా, ముజిబుల్లా ఖాన్,సుజీత్‌కుమార్,నిరంజన్), తమిళనాడు 6(ఎన్ఆర్ ఎలాంగో,సెల్వరాజు, తంబిదురల్,తిరిచి శివ,కణిమొలి,జి.కె,వాసన్), పశ్చిమ బెంగాల్ 5(సాకేత్,రిత్రాబ్రత, వికాస్ రంజన్, మౌసమ్ నూర్,సుబ్రతా బక్షీ), అసోం 3(రామేశ్వర్,భువనేశ్వర్,అజిత్‌కుమార్), బీహార్ 5(ధారి సింగ్,ప్రేమ్‌చంద్,రామ్‌నాథ్, ఉపేంద్ర, నారాయణసింగ్), ఛత్తీస్‌గఢ్ 2(తేజ్‌పాల్‌సింగ్, ఫూలో దేవి),హర్యానా 2(కిరణ్ చౌదరి, రాంచందర్), హిమాచల్ ప్రదేశ్ 1(బాల గోస్వామి), తెలంగాణలో 2స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

22ఎ జాబితా నుంచి భూముల తొలగింపు సరళం

అసెంబ్లీలో మంత్రి అనగాని సత్యప్రసాద్
ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్
పేదలకు లబ్ధి చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: 22ఎ నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఎ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను జారీ చేశామని, ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఎ నిషేధిత భూముల సమస్య రాష్ట్ర మంతా ఉందని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్ గా ఏర్పడి 22ఎ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ది జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు మార్గనిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఎ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంత వరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు. అలాగే విశాఖలో మాజీ సైనికోద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీం కోర్ట్, హైకోర్టుతీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అందుకేటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు మంత్రి తెలిపారు.

24 నుంచి ఎమ్మెల్యేల క్రీడల పోటీలు
ట్రోఫీలు, ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) నిర్వహించనున్న ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పంచేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, ఏర్పాట్లు ఎక్కగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, మరియు వారికి అందించే ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీల)పై లోతుగా చర్చించారు. పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస, >>2

బుధవారం అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

విద్యార్థులకు త్వరలో పోలవరం సందర్శన
వారికి విజ్ఞాన యాత్రలు కూడా అవసరం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి: పాఠశాలల విద్యార్థులకు త్వరలో పోలవరం ప్రాజెక్టును కూడా వీక్షించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయాలంటే నాయకత్వం స్వీకరించాలని సూచించారు.బుధవారం కృష్ణాజిల్లా ఉయ్యూరు ప్రాంతానికి చెందిన దాదాపు 300మంది పాఠశాల, కళాశాలల విద్యార్థులు సభా గ్యాలరీల్లో కూర్చొని ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలు, చట్టాల రూపకల్పన ప్రక్రియను ప్రత్యక్షంగా >>2

బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: వైసీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ సంస్థ తరపున న్యాయవాది జి. మల్లిఖార్జున్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. అసత్య, నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రకు పాల్పడ్డారంటూ బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు పంపించింది. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ దశాబ్దాలుగా ప్రజల నమ్మకాన్ని పొందిన హెరిటేజ్ సంస్థపై తప్పుడు ప్రచారంపై ఆయన సమాధానం చెప్పాలంటూ నోటీసులో తెలిపింది. హెరిటేజ్ సంస్థను చట్టబద్ధంగా నడుపుతూ పారదర్శక విధానాలతో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు, గుర్తింపు పొందిందని హెరిటేజ్ సంస్థ పేర్కొంది. పూర్తి స్థాయిలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రీమియం బ్రాండ్‌గా హెరిటేజ్ గుర్తింపు పొందిందని తెలిపింది. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స ఇతర వైసీపీ నేతలతో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో తప్పుడు వ్యాఖ్యలతో సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా అసంబద్ధ ఆరోపణలు చేశారని నోటీసులో పేర్కొంది హెరిటేజ్ >>2

చింతూరు ఐటిడిఎ ముట్టడి

రహదారి సమస్య పరిష్కరించాలని ఆదివాసీల ఆందోళన
అటవీశాఖ అభ్యంతరాలతో అవస్థలు పడుతున్నామని ఆవేదన

బుధవారం చింతూరు ఐటిడిఎను ముట్టడించిన ఆదివాసీలు

చింతూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: దశాబ్దాకాలంగా రహదారి సమస్యతో అవస్థలు పడుతున్నా,అటు అధికారులు కాని,పాలకులు కాని పట్టించుకోక రహదారి సమస్యతో నిత్యం నరక చూడాల్సి వస్తుందని ఆగ్రహించిన ఆదివాసీలు బుధవారం చింతూరు ఐటిడిఎను ముట్టడించారు.మన్యం రహదారుల సమస్యలపై ఈనెల 10వ తేదిన అభివృద్ధిని వెక్కిరిస్తున్న మన్యం రహదారులు అనే శీర్షికన ప్రభాతవార్త కథనాన్ని ప్రచురించింది.దీనిపై అధికారులు పరిష్కార చర్యలకు శ్రీకారం మొదలు పెట్టి నేపథ్యంలో తమ సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంత ఆదివాసిలు ఆందోళన చేపట్టి ,ఐటిటిఎను ముట్టడించటం గమనార్హం.ఈ సందర్భంగా ఆదివాసిలు తమ 24 గ్రామాల ప్రజల అవస్థలు అర్థం చేసుకోని పరిష్కరించాలని, ముఖ్యమంత్రి మా ఓట్లు కావాలి కాని మాకు రోడ్లు వద్దా!,ఆదానిలకు అడవులు ఇవ్వటానికి అడ్డంకులు లేవు, మాకు రోడ్లు వేయటానికి ఎందుకు అడ్డంకులు అంటూ నినాదాలు చేశారు. పేగ, ఏడుగురాళ్ళపల్లి పంచాయితీల పరిధిలోని నెలకొని ఉన్న తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఐటిడిఎను ముట్టడించారు.గత 40 సంవత్సరాల క్రితం బిటి రోడ్లు వేశారు.అదే రోడ్డు మరో సారి రోడ్డు వేయటానికి ఎందుకు ఈ ఇబ్బందులు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.దాంతో విషయం తెలుసుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ నెలరోజుల్లో రహదారి నిర్మాణాకి అటవిశాఖ నుండి అనుమతులు వస్తాయని,రహదారి నిర్మాణం వల్ల నష్టపోతున్న అటవి ప్రాంతాన్ని గంగవరం,లింగవరం గ్రామాల్లో ఇప్పటికే కేటాయించారని, సర్వేలు కూడా పూర్తి అవుతున్నాయని,ధర్నాను విరమించాలని ఆదివాసిలకు ప్రాజెక్టు అధికారి హామి ఇచ్చారు.అయితె గత 8సంవత్సరాల క్రితం చింతూరు మండలం సర్వేల వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30ను ఆనుకోని తెలంగాణగా సరిహద్దు వరకు రూ॥8కోట్ల 40లక్షలతో 22కిలోమీటర్ల రహదారి మంజూరు అయ్యింది.కొంత భాగం రహదారి నిర్మాణం జరగగా అటవీశాఖ అభ్యంతరాలతో >>2

19-2Pg2exHNWMJQE.qxd:19-2Pg2exHNWMJQE.qxd 19/02/26 11:52 PM Page 1

బుధవారం కానాలపల్లి గ్రామంలో రచ్చబండ వద్ద మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ఉపాధిహామీ పరిరక్షణకు షర్మిల యాత్ర

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా ఏపీసీసీ (ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కానాలపల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆమె, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని బలహీనపరు స్తున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ ఉద్యోగ కార్డుల తొలగింపు - గ్రామాల్లో ఉపాధి సంక్షోభం రాష్ట్రంలో గతంలో 1.10 కోట్ల ఉపాధి హామీ ఉద్యోగ కార్డులు ఉండేవని, దాదాపు రెండున్నర కోట్ల మంది ఉపాధి ద్వారా లబ్ధి పొందారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి పనులు గ్రామాల్లో పండుగలా జరిగేవని, పనిస్థలాల్లో అన్ని వసతులు కల్పించేవారని తెలిపారు. అయితే గత ఏడాది కాలంలో 18.5 లక్షల ఉద్యోగ కార్డులు తొలగించారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం సారాన్ని తీసేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ కొత్త గ్రామీణాభివృద్ధి చట్టం పేరుతో మార్పులు తెచ్చారని విమర్శించారు. పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ చేస్తున్న పోరాటం ఉపాధి హామీ పరిరక్షణ కోసం. మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని షర్మిల స్పష్టం చేశారు. వైయస్ షర్మిల నిర్వహించిన యాత్రలో కర్నూలు జిల్లా ఇంచార్జీ జంగిటి లక్ష్మీనర సింహాయాదవ్ ఆళ్లగడ్డ తాలూక కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు బరగొడ్ల వుశేన్ బాష, నంద్యాల జిల్లా సెల్ ఉపాధ్యక్షులు మౌలాన అబ్దుల్ అజీద్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్ఎంకే పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

నేడు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ విశాఖ పర్యటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల కార్యక్రమం 'మిలాన్-2026' ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి నౌకాదళ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం నౌకాదళ స్థావరంలోని సముద్రిక ఆడిటోరియంలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై దేశీయ, విదేశీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసం గించనున్నారు. పర్యటన అనంతరం అదే రోజు ఆయన ఢిల్లీకి తిరిగి పయనం అవుతారు.

బంగ్లాదేశ్ అధ్యక్షుడుగా మహ్మద్ యూనస్!

పదవినుంచి దిగిపోతున్న ప్రస్తుత అధ్యక్షుడు షాబుద్దీన్

ఢాకా, ఫిబ్రవరి 18: బంగ్లాదేశ్ నూతన అధ్యక్షుడుగా ఇప్పటివరకు పనిచేసిన కేర్‌టేకర్‌చీఫ్ నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్‌యూనస్‌ను నియమించాలని ప్రస్తుత పాలక ప్రభుత్వం యోచిస్తోంది. చీఫ్‌గా ఉన్న కాలంలోనే బిఎన్పీ నేతలపై ఉన్న కేసులు మొత్తం ఎత్తివేయ డంతో యూనస్‌పట్ల అపారమైన గౌరవాభిమానాలు పెంచుకున్న నేతలు ఆయన్ను సముచితంగా గౌరవించుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ ఆ పదవినుంచి దిగిపోతారని తద్వారా ఏర్పడిన ఖాళీని యూనస్‌తో భర్తీచేయవచ్చని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి షాబుద్దీన్ పదవీకాలం 2028 ఏప్రిల్‌వరకూ ఉంది. అయినా కూడా ఆయన పదవినుంచి దిగిపోయేందుకు అంగీకరించినట్లు తేలింది. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం గౌరవం ఇవ్వడంలేదని గతంలో పలుమార్లు చెప్పిన షాబుద్దీన్ ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు జరిగిన అనంతరం పదవికి రాజీనామాచేస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే యూనస్‌కు అధ్యక్షబాధ్యతలు రావచ్చనని జోరుగాప్రచారం జరుగుతోంది. అయితే బంగ్లా ప్రభుత్వం నుంచి అధికారికప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా పదవిలోకొనసాగినంతకాలం యూనస్ భారత్‌పై తన ద్వేషాన్ని వెదజల్లుతూనే ఉన్నారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలన్న డిమాండ్‌ను పెడచెవిన పెడుతోందని గతంలోకూడా పలు విమర్శలుచేసారు. అంతేకాకుండా చైనా, పాకిస్థాన్ కనుసన్నల్లో నడుస్తున్నారన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. అంతేకాకుండా చైనాను తమ దేశంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయంటూ ప్రాధేయపడిన సందర్భాలు కూడా లేకపోలేదు. వీటన్నిటికి తోడు పదవినుంచి దిగిపోతూ కూడా భారత్‌పై విషం కక్కినట్లు ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి. నిరంతరం ఈశాన్యంలో ఉన్న సెవెన్‌సిస్టర్స్ కూడా బంగ్లా నియంత్రణలోనివే అంటూ అసందర్భపు అనాలోచిత ప్రకటనలుచేసి భారత్‌కు ఆగ్రహం రప్పించారు. యూనస్ అధ్యక్షుడుగా వచ్చినట్లయితే భారత్‌ఢాకా మధ్య సంబంధాలు మరింతగా క్షీణిస్తాయని అంతర్జాతీయ పరిశీలకులు కూడా చెపుతున్నారు. అలాగే బంగ్లాలో నివసిస్తున్న హిందూ మైనార్టీలకు రక్షణ మరింతగా కరువవుతుందన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

ఇక నాలుగుసార్లు ఓటర్ల నమోదు

>> తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026.. ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

మరింత నాణ్యతతో తిరుమల లడ్డూలు

>> 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. టిటిడికి నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియలో మొత్తం ఏడు డెయిరీసంస్థలు పాల్గొన్నట్లు వెల్లడించారు. కర్నాటక నందిని (కెఎంఎఫ్) నాలుగు టెండర్లు, మదర్ డైరీ రెండు టెండర్లు, ఇందాపూర్ డైరీ రెండుటెండర్లు, సంగం డైరీ ఎకటెండర్ ను దక్కించుకున్నాయి. ప్రీమియర్ అగ్రి డైరీ, కొల్హాపూర్ డైరీ (గోకుల్), గోవింద్ మిల్క్ సంస్థలకు టెండర్లు దక్కించుకోలేదన్నారు. 2024 నుండి నందిని (కెఎంఎఫ్) డైరీని తప్పించారనే ప్రచారంలో వాస్తవం లేదని ప్రకటించారు. నెయ్యిసరఫరా టెండర్లలో పాల్గొన్న ఏడు డైరీల్లో నాణ్యత ప్రమాణాల ప్రకారం నందిని, మదర్ డైరీ, సంగం, ట్టి వాటికి ఆర్డర్లు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం స్వచ్ఛమైన ఆవునెయ్యి, నాణ్యత కలిగిన ముడి సరుకులతో శ్రీవారి లడ్డూ, అన్నప్రసాదాలను టీటీడీ తయారు చేస్తోంది.



ఆదివాసీలతో మాట్లాడుతున్న పివో శుభం నోక్వాల్

చింతూరు ఐటిడిఎ ముట్టడి

>> నిలిచిపోయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం అవ్వకపోగా ,వేసి రోడ్డు కూడా మొత్తం రాళ్ళు లేచిపోయి నరకకూపంగా మారింది. దాంతో ఆ రహదారుల్లో ప్రయాణం అంటె ఓళ్ళు జలదరించే పరిస్థితి. ఇదే కోవలో చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి నుండి పేగ వరకు ఉన్న పాత బిటి రోడ్డు మరమత్తులతో పాటు కొత్త బిటిరోడ్డు వేయటానికి టెండర్లు పిలవగా దాదాపు నాలుగు కిలోమీటర్ల రోడ్డు అటవిశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. ఆ ప్రాంతంలో ప్రయాణించటం నరకప్రాయంగా మారింది. దాంతో అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేశారిపోయిన ఆదివాసిలు బుధవారం కథం తొక్కి ఐటిడిఎను ముట్టడించారు. అయితె ఆందోళకారులతో మాట్లాడుతున్న సమయంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.ఎ.ల్యాండ్‌కు సంబంధించి రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డకులు తొలగించటానికి తాను తీసుకున్న చర్యల వివరాలను ఆందోన చేపట్టిన ఆదివాసిలకు వివరించారు. ఇది మన్యం ప్రాంతాల్లో ఉన్న రహదారి సమస్యల తాజా పరిస్థితి. వాటితో పాటు అనేక చోట్ల యన్.ఆర్.ఇ.జి.యస్ క్రింద మంజూరు చేసిన అనే అభివృద్ధి పనులు నిలిచిపోవటం ఆందోళన కలిగించే అంశం. ప్రతి పంచాయితీ పరిధిలో కేవలం 20 పనులు మాత్రమే ఉండాలి అన్న నిభంధనలు తెచ్చి కుడిచేత్తో పనులను మంజూరు చేయటం, ఎడమ చేత్తో వాటిని రద్దుచేయటంలా ఉంది పరిస్థితి. ఈ కోవలో చింతూరు మన్యంలో మంజూరైన అనేక రోడ్లు, వంతెనలు, కల్వర్టులకు సంబంధించి ఆన్‌లైన్‌లో మస్టర్‌లు జనరేట్ కాకపోవటం, ప్రారంభమైన పనులు కూడా గాల్లో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికే రహదారుల సమస్యతో ఆదివాసి ప్రాంతాలు సతమతం అవుతుంటె మంజూరైన పనులు కూడా నిలిచిపోతె ఆదివాసి గ్రామాల్లో మరింత ఆందోళనకర పరిస్థితి తలెత్తవచ్చు. దీనిపై ఇప్పటికైనా పాలక ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి మన్యం గ్రామాల్లో ఉపాధిహామి పథకం ద్వార రహదారుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి తప్ప మంజూరైన వాటిని కొత్త నిబంధనల పేరుతో రద్దు చేస్తె మన్యం ప్రాంత రహదారులకు గడ్డుకాలమే. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించాలని సర్వత్రా ఆదివాసి ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం: హోంమంత్రి అనిత

విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తప్రతినిధి: టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని, ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని, రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ 34 సంవత్సరాలుగా ఉన్న సంస్థ అని, హెరిటేజ్ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధన పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. .సభలో రాద్ధాంతం చేస్తే కుదరదు: వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని, ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు.

బుధవారం విశాఖ తీరంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, డిసిఎం పవన్

తీరప్రాంత భద్రతలో నౌకాదళం కీలకం

>> సుస్థిరతను తెచ్చిందని ప్రశంసించారు. విశాఖ తీరం వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమం బుధవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందు నేవీ సిబ్బందినుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రపతి మాట్లాడుతూ భారత నౌకాదళ శక్తి, సాంకేతిక నైపుణ్యం, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తోందని, భారత నౌకాదళం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటమే కాకుండా, సముద్ర మార్గాల భద్రత, మానవతా సహాయ కార్యక్రమాలు, విపత్తు సహాయక చర్యల్లోనూ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సురక్షిత సముద్రం - సుసంపన్నభారత్ అనే లక్ష్యంతో మన నౌకాదళం నిరంతరం కృషి చేస్తోందని, ఈ ఫ్లీట్ రివ్యూ కేవలం శక్తి ప్రదర్శన మాత్రమే కాదు. ఇది అంతర్జాతీయ స్నేహబంధాలకు ప్రతీక అని ముర్ము పేర్కొన్నారు. వివిధ దేశాల నౌకాదళాల పాల్గొనడం ద్వారా "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ తత్వాన్ని మనం ఆచరణలో చూపిస్తున్నామని, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, సముద్ర దోపిడీ నియంత్రణ వంటి అంశాలలో అంతర్జాతీయ సహకారం అత్యవసరమన్నారు. మన యువతకు, ముఖ్యంగా విశాఖపట్నం వంటి తీరప్రాంతాల్లో పెరుగుతున్న విద్యార్థులకు, భారత నౌకాదళం స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం ఇవే మన నావికుల విశేష లక్షణాలని ప్రశంసించారు. భారతదేశ సముద్ర శక్తి మరింత బలోపేతం కావాలని, ప్రపంచ శాంతి, భద్రత, సహకారం కోసం మన దేశం ముందంజలో నిలవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో వివిధ దేశాలనుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నౌకాదళానికి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్‌నేవీ, పరిశోధన నౌకలు తొమ్మిది ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ ఎస్ఎ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు పాల్గొని కొంతసేపు రాష్ట్రపతితోపాటు ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు.

బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు

>> సంస్థ. ఇందాపూర్ డైరీతో ఎటువంటి సంబంధం లేకపోయినా 2014 2019 మధ్య ఆ సంస్థ పేరుతో హెరిటేజ్ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిందంటూ తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పింది. 22 సంస్థలతో హెరిటేజ్ సిండికేట్ ఏర్పాటు చేసిందంటూ 33 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థపై నిరాధార ఆరోపణలు చేశారని హెరిటేజ్ సంస్థ తెలిపింది. పదేపదే తప్పుడు ఆరోపణలతో హెరిటేజ్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేశారని నోటీసులో ప్రస్తావించింది. సెక్షన్ 356 ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం సంస్థకు పరువు నష్టం కలిగించినందుకు బొత్స సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. తక్షణమే బొత్స చేసిన నిరాధార ఆరోపణలకు క్షమాపణ చెప్పి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరింది. లేని పక్షంలో బొత్సపై సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందంటూ నోటీసులో హెరిటేజ్ సంస్థ స్పష్టం చేసింది.

విద్యార్థులకు త్వరలో పోలవరం సందర్శన

>> వీక్షించారు. 6 రోజులుగా కొనసాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో ఇప్పటికే దాదాపు 1400 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. సభ విరామ సమయంలో స్పీకర్ స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో యువత పాత్రను స్పీకర్ వివరించడం వారిలో స్ఫూర్తిని కలిగించింది. భావి భారతపౌరులకు చట్ట సభల పనితీరుపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏపీ శాసనసభ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ రోజు 300 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించి సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. గత 6 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 1400 మంది విద్యార్థులు భాగమయ్యారు. ప్రజా సమస్యలపై చర్చలు, చట్టాలరూపకల్పన విధానం, బడ్జెట్ ఆమోద ప్రక్రియవంటి అంశాలను ఆసక్తిగా గమనించారు.

24 నుంచి ఎమ్మెల్యేల క్రీడల పోటీలు

>> చెస్, క్రికెట్, టెన్నికాయిట్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పికిల్ బాల్ వంటి క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, సాప్ (శీతిశి) చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ విజయవంతం చేయడానికి వారు పలు సూచనలు చేశారు.

వారం - వర్జ్యం

19-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
విదియ మ.3.58
పూర్వాభాద్ర రా.8.52
వర్జ్యం : రా.9.13-11.46
దు.ఉ.10.25-11.12, మ.3.05-3.52
శుభసమయం: ఉ.8.00-9.00,సా.5.00-6.00
రాహుకాలం - మ.1.30-3.00

వార్తాఫలం

మేషం: బ్యాంక్ లావాదేవీలలో తేడాలు, లోపములను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

వృషభం: వాగ్దానభంగము చేసిన వ్యక్తులను వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. వ్యాపార విషయ చర్చలలో సానుకూలం.

మిథునం: వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండటం మంచిది. నిలిపివేసిన కళా సంబంధమైన వాటిని పునః ప్రారంభిస్తారు.

కర్కాటకం: కార్యాలయాలలో మీరు లేక పోయినా సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులను ఎంచుకుంటారు. వివాహయత్నాలు.

సింహం: దైవ కార్యములను, శుభ కార్యములను నిర్విఘ్నముగా పూర్తిచేస్తారు. రాజకీయ వ్యవహారములకు అనుకూల కాలం.

కన్య : బంధువులతో చర్చించి అభివృద్ధి కార్యక్రమాలను ఆదరణలో పెడతారు. నూతన కాంట్రాక్టులు శ్రమానంతరము దక్కుతాయి.

తుల : స్పెక్యులేషన్ వైపుకు మొగ్గుచూపే కన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళ పైన పెట్టుబడిని మదుపు చేయుట మంచిదని భావిస్తారు.

వృశ్చికం: ఆధునిక సాంప్రదాయ పద్ధతు లను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తిని పెంచుకుంటారు.

ధనుస్సు: ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. అంతువలన కొందరికి దూరం కావలసి వస్తుంది. కోర్టు వ్యవహారములు అనుకూలిస్తాయి.

మకరం: గృహనిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులను చోటుచేసు కుంటాయి. మీశక్తి సామర్థ్యములు వెలుగులోకివస్తాయి.

కుంభం: మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకువస్తాయి. వాహన సౌఖ్యం.

మీనం: అధికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు. మీకు రావలసిన ధనం కొంతమేరకు చేతికి అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

నెదర్లాండ్స్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ ఓటమి

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శివమ్ దూబే

అహ్మదాబాద్, ఫిబ్రవరి 18: టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 18న జరిగిన కీలక లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు మరోసారి తన సత్తానుచూపించింది. నెదర్లాండ్స్ పై 17 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా, గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది. అజేయంగా నాకౌట్ దశకు చేరింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమిష్టి ప్రదర్శన కనబర్చిన భారత్ అభిమానులకు పూర్తి సంతృప్తి ఇచ్చింది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభ ఓవర్లలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జాగ్రత్తగా ఆడుతూ మంచి బేస్ వేశారు. మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ రన్‌రేట్ నిలబెట్టారు. అయితే మ్యాచ్‌ను పూర్తిగా మలుపుతిప్పింది శివమ్ దూబే దూకుడైన ఇన్నింగ్స్. భారత్‌నెదర్లాండ్స్ మ్యాచ్‌లో శివమ్ దూబే 31 బంతుల్లో 66 పరుగులు చేసాడు. దూబే నాలుగు ఫోర్లు, ఆరు భారీ సిక్సర్లు బాది నెదర్లాండ్స్ బౌలర్లను గందరగోళానికి గురి చేశాడు. అతని బ్యాటింగ్‌తో స్కోరు వేగంగా పెరిగింది. చివరి దశలో హార్దిక్ పాండ్యా 21 బంతుల్లో 30 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు బలాన్నిచ్చాడు. మూడు సిక్సర్లు బాది డెత్ ఓవర్లలో వేగం పెంచాడు. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్ బాది అజేయంగా నిలిచాడు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 193 పరుగులు నమోదు చేసింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు ధైర్యంగా ఆరంభించింది. మైఖేల్ లెవిట్ 24 పరుగులు చేసి మంచి స్టార్ట్ ఇచ్చాడు. బాస్ డి లీడ్ 33 పరుగులతో జట్టులో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. జాచ్ లయన్‌కాచెట్ 26 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 23 పరుగులు చేసి మ్యాచ్‌ను పోటీగా మార్చే ప్రయత్నం చేశారు. మధ్య ఓవర్లలో వరుస వికెట్లు కోల్పోవడం నెదర్లాండ్స్‌కు భారీ దెబ్బైంది. అవసరమైన రన్‌రేట్ పెరగడంతో ఒత్తిడి పెరిగింది. చివరికి 20 ఓవర్లలో 176 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ముగిసింది. లక్ష్యానికి 17 పరుగుల దూరంలోనే ఆగిపో యింది. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి మూడు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. మధ్య ఓవర్లలో అతని స్పిన్ దాడి నెదర్లాండ్స్ బ్యాటర్లకు కష్టాలు కలిగించింది. శివమ్ దూబే రెండు వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ చూపించాడు. జస్ప్రీత్ బుమ్రా తన అనుభవంతో కీలక ఓవర్లు బిగించాడు. హార్దిక్ పాండ్యా తలో వికెట్ సాధించి బౌలింగ్ విభాగానికి తోడ్పడ్డాడు. ఫీల్డింగ్‌లోనూ టీమిండియా చురుకుదనం ప్రదర్శించింది. ఈ విజయంతో భారత్ గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది.

తదుపరి సూపర్ 8 దశలో ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో కీలక పోరుకు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ టోర్నీలో కీలకంగా మారే అవకాశాలు ఉండటంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాగా ఈమ్యాచ్‌లో మాన్ ఆఫ్‌దిమ్యాచ్‌గా శివమ్ దూబే ఎంపిక య్యాడు. 31 బంతుల్లో 66 పరుగులుచేయడంతోపాటు 35 పరుగులిచ్చి రెండు వికెట్లు కూడా తీసాడు.

19-02Pg3exHMNWJQELCKT.qxd:19-02Pg3exHMNWJQELCKT.qxd 19/02/26 11:59 PM Page 1

రాలీని ప్రారంభిస్తున్న ఎపిటిడిసి చైర్మన్ నూకసాని బాలాజీ

రాష్ట్రంలో టెంపుల్‌టూరిజం అభివృద్ధికి చర్యలు

ఎపిటిడిసి చైర్మన్ బాలాజీ

విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వ సహకారంతో రూ.500 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. పర్యాటక అభివృద్ధిసంస్థ 50ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం విజయవాడ బందర్‌రోడ్డులోని పర్యాటకశాఖ డివిజనల్ కార్యాలయం వద్ద బైక్‌ర్యాలీని బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన సమ్మిట్‌లలో రూ.19వేలకోట్ల మేరకు వివిధ సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్నామన్నారు. 32హోటళ్ళు, రిసార్టులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పిపిపి పద్ధతిలో నడుస్తున్నాయన్నారు.

పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

- పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- 30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ
- రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం..

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్ కు వివరించారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే ఖిఐటీబీ బెర్లిన్‌ఖి సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గత ఏడాది బెర్లిన్ సదస్సులో లభించిన అద్భుత స్పందనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమాలపై కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగాఖీకర్టెన్ రైజర్స్ ఖిద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇటీవల జరిగిన ఉత్సవాలను బాగా నిర్వహించినందుకు ఏపీటీఏ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్థిక శాఖ ఎస్ వో లక్ష్మీ , ఏపీటీఏ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఆయుష్ సేవల దిశగా చట్ట సవరణ

- ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రుల నిర్వహణపై పర్యవేక్షణ
- పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో సవరణలు సూచించిన మంత్రి సత్యకుమార్

సచివాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : ఆయుష్ సేవల విస్తృతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ సేవల నాణ్యతను పెంచుతూ ప్రజల్లో మరింత విశ్వాసాన్ని కలిగించేందుకు అవసరమైన చట్టసవరణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శ్రీకారం చుట్టింది. ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రులు తగు ప్రమాణాలతో కూడిన సేవల్ని అందించేందుకు శాసనసభలో వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదించిన చట్టసవరణ బిల్లును శాసనసభ అమోదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం అల్లోపతి వైద్యం అందిస్తున్న ఆస్పత్రులపైనే ప్రభుత్వ నియంత్రణకు అవకాశముంది. ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రులు నియంత్రణ పరిధిలో లేవు. దరిమిలా ఆయుష్ సేవల్ని అందిస్తామంటూ పెద్దఎత్తున క్లినిక్‌లు,ఆస్పత్రులు ఏర్పాటవుతున్నాయి. ఇవి తగు ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదు. ఈనేపథ్యంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002చట్టానికి సవరణను మంత్రి ప్రతిపాదించారు. ఈ చట్టం ప్రకారం ప్రస్తుతం కేవలం అల్లోపతిక్ ఆస్పత్రుల నిర్వహణను మాత్రమే అజమాయిషీ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కుంది. ఆయుష్ ఆస్పత్రుల నిర్వహణలో కూడా తగు ప్రమాణాలు అనుసరించే లక్ష్యంతో ఈ చట్టం పరిధిలోనికి ఆయుష్ ఆస్పత్రుల్ని చేర్చాల్సిన అవసరముందని మంత్రి సభకు తెలిపారు. అయుష్ సేవలకు సంబందించిన 1956చట్టం ప్రకారం అర్హులైన వారు మాత్రమే ఆయుష్ సేవల్ని అందించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆస్పత్రులకు సంబంధించి అటువంటి నియమ నిబందనలు లేనందున అనర్హులైన వారు ఆయుష్ సేవల పేరుతో క్లినిక్‌లు,ఆస్పత్రులను పెద్దఎత్తున నిర్వహించడం ఆందోళనకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2002చట్టాన్ని సవరించి ఆయుష్ ఆస్పత్రులు కూడా తగు ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించే దిశగా ముందడుగు వేసింది. ఈ చట్ట సవరణ బిల్లును ఉభయసభలూ ఆమోదించిన తర్వాత నిర్వహణ నియంత్రణకు సంబంధించిన బోర్డులు,అపిలేట్ బోర్డుల్లో ఆయుష్ వైద్యులకు తగు ప్రాతినిద్యం కల్పిస్తారు. చట్ట సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయుష్ సేవల నిర్వహణ ప్రమాణాలు పెరుగుతాయని,పారదర్శకత వస్తుందని,నిర్ణీత అర్హతలతో సేవలందించే వారికి తగు రక్షణ లభిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యాచరణ : మంత్రి సత్యకుమార్ యాదవ్

అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు బదులిచ్చిన మంత్రి

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాత వార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం ప్రశ్నోత్తరాలతో సభ కార్యకలాపాలను స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు .ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభానికి ముందు అసెంబ్లీలో ఆడియో వ్యవస్థలో సాంకేతిక లోపం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అందుకు ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆడియో వ్యవస్థను బాగు చేసేందుకు సాంకేతిక నిపుణులు ముంబై నుంచి వస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల సామర్థం పెంపుపై పలువురు సభ్యులు ప్రశ్నలు వేశారు. అందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జవాబు ఇచ్చారు. ఆళ్లగడ్డ, వాయల్పాడు, పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, నెల్లూరు జిల్లా కోవూరులలో 50 పడకల ఆసుపత్రిలను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలంటూ ప్రభుత్వానికి టీడీపీ ఎమ్మెల్యే అఖిల ప్రియ విజ్ఞప్తి చేశారు. ఆళ్లగడ్డలో 50 పడకలు ఆసుపత్రిని కూటమి ఏర్పాటు చేసిందని.. దీనిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అయితే మాజీ ఎమ్మెల్యే, తన తల్లి శోభానాగిరెడ్డి యాక్సిడెంట్ జరిగిన తర్వాత.. ఆళ్లగడ్డ అనంతరం నంద్యాల.. అక్కడి నుంచి హైదరాబాద్‌కి షిఫ్ట్ చేసినప్పుడు గోల్డన్ అవర్ కోల్పోవడం వల్లే ఆమె చనిపోయారని ఈ సందర్భంగా అఖిల ప్రియ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి విషయంలోనూ అలాగే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాల కారణంగా తమ ప్రాంతంలో లో చాలా మంది చనిపోతున్నారన్నారు. ఆళ్లగడ్డలో వైద్యులు లేరన్నారు. ఎక్స పర్ట్‌లు కూడా లేరని చెప్పారు. అందువల్ల నంద్యాల, కర్నూలుకు రిఫరల్ చేసిన కేసులు వేలలో ఉన్నాయని ఆమె వివరించారు. ఆళ్లగడ్డలో కనీసం ట్రామా సెంటర్ సైతం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అఖిల ప్రియ కోరారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రులో 50 నుంచి 100 పడకల సామర్థ్యానికి పెంచాలంటూ తమకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అయితే ట్రామా సెంటర్లు విషయంలో ప్రతి 100 కిలోమీటర్లకు ఒకటి ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే కేంద్రం ప్రకటన చేసిందని వివరించారు. ఇంతలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకున్నారు.

మంత్రి నారాయణ

నగరాలు, పట్టణాల్లో ఖాళీ భూముల పన్ను తగ్గిస్తూ చట్టంలో సవరణలు

- బిల్లును ఆమోదించిన శాసనసభ

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: నగరాలు, పట్టణాల్లో ఖాళీ భూముల పన్ను తగ్గిస్తూ పురపాలక చట్టంలో సవరణలు చేసే బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. సవరణ బిల్లును మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. నారెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు భవన నిర్మాణ సమయంలో 50 శాతం మాత్రమే ఖాళీ స్థలం పన్ను చెల్లించేలా చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రోత్సహించేలా చట్టంలో సవరణలు చేశామన్నారు. దీని ప్రకారం భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే వరకూ కేవలం 50 శాతం పన్ను చెల్లించేలా మార్పులు చేశామని వివరించారు. ఈ సవరణ బిల్లుని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వాగతించారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు వల్ల నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. అనంతరం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది. 22ఎ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రామన్నపాలెం భూ వివాదంపై ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రశ్నకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇచ్చారు. 22ఏకు సంబందించి జీవోను అమలు చేయడం ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గిట్టని వారి భూములను 22తిలో పెట్టారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. 22ఏ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉంది కాబట్టి మంత్రి దీనిపై దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంత్రికి సూచించారు.

ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ రాజోలు నియోజకవర్గంలో తీవ్రంగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై ప్రశ్నించారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత మరియు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాల్లో పంటలు మునిగిపోయి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ప్రభావిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, సముద్ర మట్టం పెరుగుదల, భూమి కుంగిపోవడం మరియు డ్రైనేజ్ నీటిలో ఉప్పు శాతం పెరగడం వంటి కారణాల వల్ల సుమారు లక్ష ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయని, వేలాది కొబ్బరి చెట్లు ఎండిపోయి పాడైపోయాయని పేర్కొన్నారు. టెక్నికల్ కమిటీ నివేదికల ఆధారంగా ఈ సమస్యను ప్రకృతి విపత్తుగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లైడార్ సర్వే కూడా జరుగుతోందని తెలిపారు. దీనికి సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ , ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని అంగీకరించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా డ్రైనేజ్ అభివృద్ధికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రాజెక్ట్ రూపంలో తీసుకుని సర్వే చేయడానికి రూ.17 కోట్లు విడుదల చేశామని, సర్వే పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బ్యాంకుల సహకారంతో సమగ్ర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కొబ్బరి తోటల నష్టంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, నిపుణుల బృందంతో పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మల్కీపురం, మామిడికుదురు మండలాల పరిధిలోని కేసనపల్లి, శంకరగుప్తం తదితర గ్రామాల్లో పెద్దఎత్తున కొబ్బరి చెట్లు ఎండిపోయినట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. దాదాపు ఒక లక్ష కొబ్బరి చెట్లు పాడైపోయిన నేపథ్యంలో, ప్రతి చెట్టుకు రూ.1,000 చొప్పున మొత్తం రూ.10 కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్యానవన శాఖ ప్రతిపాదనలు సమర్పించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. దీర్ఘకాలిక పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం"శంకరగుప్తం మేజర్ డ్రైన్ ఆధునీకరణ" పనులకు రూ.20.77 కోట్లు మంజూరు చేసిందని, ఉప ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

మహాశివరాత్రి ముగింపు ఉత్సవాలు

జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగేశ్వర స్వామికి చక్ర తీర్థ స్నానాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు రోజున ఎల్.ఎన్.పేట మండలం మిరియాపల్లి వద్ద వంశధార నదిలో శ్రీముఖలింగేశ్వరుడికి చక్ర తీర్థ స్నానాలు వైభవంగా నిర్వహించారు. జిల్లాతో పాటు విశాఖపట్నం, విజయనగరం, ఒరిస్సా, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. బుధవారం 11:45 నిమిషాలకు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను దక్షిణ ద్వారం నుంచి అత్యధిక సంఘం అధ్యక్షులు ఎస్‌విచలం, జనార్దనరావు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ బయటకు తీసుకువచ్చారు. ముందుగా మొదటిసారిగా కొబ్బరికాయను ఆర్డీవో సాయి ప్రత్యూష కొట్టిన అనంతరం హారతులు ఇచ్చారు. అనంతరం నంది వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది వాహనంపై స్వామివారి ఊరేగింపు ప్రారంభించారు. పార్వతీ పరమేశ్వరులు మిరియా పల్లి రేవుకు చేరుకోగా వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులకు చక్ర తీర్థ స్నానాలు చేయించారు. ఆనవాయితీ ప్రకారం మిరియాపల్లిలో లుకులాపు వంశానికి చెందిన నాయుడు కుటుంబ సభ్యులు శ్రీముఖలింగేశ్వరుడి ఉత్సవమూర్తులకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మళ్లీ ఊరేగింపుగా స్వామి వారిని శ్రీముఖలింగంలోని గర్భగుడికి తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వెబ్ కాస్టింగ్ ద్వారా చక్ర తీర్థ స్నాన ఘట్టాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సమగ్ర భద్రతతో ఏర్పాటు చేశారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ కార్యక్రమం సక్సెస్ అయిందని అన్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎస్పీ మహేశ్వర్ రెడ్డి నిరంతర పర్యవేక్షణ చేశారు. ఉత్సవ విగ్రహాల రాకపోకలు, భక్తులు రద్దీ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు అప్రమత్తతపై దిశ నిర్దేశాలు చేరవేసేవారు. సీసీ కెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణ, బారికేడ్లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శివప్రసాద్ పాడి, ఈవో టి.ఏడుకొండలు, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, డీఎస్పీ లక్ష్మణరావు, 1400 పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. సీఐ శ్రీనివాసరావు, ఎమ్మార్వో జే.రామారావు, ఎంపీడీవో బి.చిన్నమ్మడు, ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తాడేల శ్రీకాంత్, జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాం వైద్యాధికారులు గొలివి సుజాత, పూజారి సుజాత, పొన్నాన గురునాథరావు ఆరు టీములుగా ఏర్పడి తమ వైద్య సేవలను నిర్వహించారు. స్థానిక ఎస్సై అశోక్ బాబు, కాశీబుగ్గ ఎస్సై పాడినాయుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లి చిన్నారి హత్య కేసులో

నిందితుడు ఆత్మహత్య

కనసానివారిపల్లి చెరువులో లభ్యమైన మృతదేహం

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మదనపల్లె పట్టణంలో కలకలం సృష్టించిన ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియ హత్యాచారం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. పోలీసుల అదుపులో నుండి తప్పించుకున్న ప్రధాన నిందితుడు కులవర్ధన్, బుధవారం ఉదయం కురబలకోట మండలం కనసానివారిపల్లి చెరువులో శవమై తేలాడు. మదనపల్లి నీరుగట్టువారిపల్లిలో నివాసముంటున్న గోపినాథ్, స్వర్ణలత దంపతుల కుమార్తె రిషిక ప్రియ సోమవారం అదృశ్యమై, హత్యాచారం కు గురైన విషయం తెలిసింది. చిన్నారి ఇంటి ఎదురుగానే ఉన్న కులవర్ధన్ పాపపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని డ్రమ్ములో దాచిపెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. మంగళవారం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలో స్థానికులు పెద్ద ఎత్తున ఆగ్రహంతో పోలీసు వాహనంపైకి దూసుకొచ్చారు. పరిస్థితి అదుపు తప్పుతుందటంతో పోలీసులు నిందితుడిని అక్కడి నుండి తరలించే ప్రయత్నం చేశారు. ఆ గందరగోళంలో కులవర్ధన్ పోలీసుల నుండి తప్పించుకుని పరారయ్యాడు. నిందితుడి కోసం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం కనసానివారిపల్లి చెరువులో ఒక వ్యక్తి మృతదేహం తేలుతున్నట్లు స్థానికులు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, కులవర్ధన్ కుటుంబ సభ్యులను పిలిపించి మృతదేహాన్ని చూపించగా, అది కులవర్ధన్‌దేనని వారు నిర్ధారించారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చిన్నారి హత్య కేసుకు సంబంధించి మదనపల్లి పట్టణంలో మంగళవారం భారీ ధర్నా, ర్యాలీలు కొనసాగాయి.

కొండపల్లి కళాకారుల అభివృద్ధికి రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్‌తో అవగాహనా ఒప్పందం

అవగాహనా ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న కలెక్టర్ రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్ ప్రతినిధులు

విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన కొండపల్లి బొమ్మల తయారీ కళాకారుల అభివృద్ధికి రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్‌తో పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ లక్ష్మీశా సమక్షంలో కొండపల్లి కళాకారుల సొసైటీ అధ్యక్షులు ఉదయగిరి సూర్యప్రకాష్ కమిటీ సభ్యులు రిలయన్స్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్) సీఈఓ జి.కృష్ణన్‌లు యంఓయు పత్రాలను మార్చుకున్నారు. ఈఒప్పంద ద్వారా కొండపల్లి కళాకారుల సమాజ అభివృద్ధి, నిరంతర హోల్డింగ్ సహాయం, నైపుణ్యాల అభివృద్ధి, ఉత్పత్తుల ఆవిష్కరణ, డిజైన్ అభివృద్ధి, బ్రాండింగ్, ప్యాకెజింగ్, మార్కెట్ లింకేజి, నైపుణ్యశిక్షణ, సాంకేతిక మౌలిక వసతుల మద్దతు వంటి అంశాలపై దృష్టిసారించనున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండపల్లి కళలకు ఆధునికతను జోడిస్తూ సంప్రదాయ వారసత్వాన్ని కాపాడుతూ జాతీయ, అంతర్జాతీయస్థాయిలో కళాకారులను ప్రోత్సహిస్తారని తెలిపారు. ఎంఎస్ఎంఈల ప్రోత్సాహానికి ఏపి చాంబర్స్‌తో రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.

రాయలసీమ ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై ఉద్యమిస్తాం

- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చేస్తున్న నిర్లక్ష్య వైఖరిపై వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయ కర్తలు శైలజానాథ్, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా రాష్ట్ర ప్రయో జనాలను పట్టించుకోరని చంద్రబాబు హయాంలోనే ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతాయని విమర్శించారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఆల్‌మట్టి డ్యాం ఎత్తును పెంచారని, మరోమారు ప్రస్తుతం పెంచుతున్నారని అయినప్పటికీ చంద్రబాబునాయుడు పట్టించు కోకపోవడం ల

వార్త

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.

-ఇ. గిబ్బన్

ఎఐకి భారత్ చుక్కాని?

ప్రపంచాన్ని ఏకతాటిపైకి తీసుకురావడమంటే మాటలా? కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు అదే పనిలో ఉంది. ఎంతో వేగవంతంగా మార్పులు చెందుతూ భవిష్యత్ ఎన్ని చిత్ర విచిత్రాలు చూడాల్సి వస్తుందోనని భయపెడుతున్న తంత్రం 'కృత్రిమ మేధ'. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం ఒకే రంగానికే పరిమితం కాలేదు. అన్ని రంగాల్లోకి చొచ్చుకుపోతోంది. భారతదేశ దార్శనికతను ఆవిష్కరించే ప్రయత్నంలో భాగంగా గత రెండు రోజులుగా ఇండియా ఎఐ ఇంపాక్ట్ 2016 సమిట్ జరిగింది. ఎన్నో దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు సమస్త ప్రపంచానికీ అర్థమయ్యే రీతిలో ఎఐ ప్రభావంతమైన అంశాలను క్రోడీకరించి సదస్సు ముందుంచారు. భారత్ తన ఎఐమౌలిక సౌకర్యాలను బలోపేతం చేయాలన్న దృష్టిలో 'ఎఐ ఇండియా వన్' అనే సూపర్ కంప్యూటర్ రూపకల్పన దిశగా ప్రణాళిక బద్ధ చాతుర్యాన్ని ప్రకటించింది. కృత్రిమ మేధను నైతికంగా అభివృద్ధి చేయడమొక్కటే ప్రపంచ యవనిక మీద ముఖ్యాంశంగా ఉంది. ఈ నేపథ్యంలోనే అందుకోసం భారత్ ఒక నిర్దిష్టమైన ఆలోచనలుచేస్తోంది. భారత్‌ను ఎఐ వినియోగదారుగా కాకుండా ఎఐ సృష్టికర్తగా మార్చాలనే ఆశ, ఆకాంక్షలను ప్రధాని సమ్మిట్‌లో నిర్ద్వంద్వంగా ప్రకటించారు. ఎన్నోదేశాల ఎఐ మేధావులు పాల్గొన్న సభలో భారత్ నేతలు ఎంతో గంభీరంగా ప్రకటించారు. ఎఐ విప్లవంలో భాగస్వామిగానే కాకుండా మానవ సామర్థ్యాన్ని అసాధారణ రీతిలో కృత్రిమ మేధ రూపొందిస్తున్నా రానురాను 'కంప్యూటర్'లలో హ్యూమన్ టచ్ మాయమైపోతుందన్న హెచ్చరికలు ఎల్లడలా ఆశ్చర్యపరుస్తుతున్నాయి. గత కొంతకాలంగా ఎఐ సాంకేతికగూర్చి పూర్తి అవగాహన ఉన్న మేధావులు ఎఐ కారణంగా ఎన్నో మానవ వనరులకు పని లేకుండాపోతుందనే హెచ్చరికలున్నాయి. వాటిని తట్టుకుని నిలబడే ప్రత్యామ్నాయాలపై కృత్రిమ మేధ అనుచితంగా దుర్వినియోగ పరిచే స్థితిని ఎలా కట్టడి చేయాలన్న అంశంపై తీవ్ర చర్చ జరిగింది. తాజాగా ఇండియా ఎఐ సదస్సు భిన్న ఆలోచనలు విభిన్న ఇన్నోవేషన్ల కూడలిగా మారింది. ప్రధాని 'ఎక్' పోస్టులో ఇదే అంశాన్ని స్పష్టం చేశారు. ఎఐని బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం ద్వారా మానవ ప్రగతికి బాటలు వేయడంలో భారత్ చిత్తశుద్ధిని అవలంబించాల్సి ఉంది. ఎఐ సృష్టిలో స్మార్ట్‌ఫోన్‌లు, పరిశోధనా సంస్థ, సాంకేతికవ్యవస్థల రూపకల్పనకు మౌలిక వనరులు పుష్కలంగా ఉన్నాయి. కానీ కృత్రిమ మేధలో సృష్టించబడే అనుచిత, అసంకల్పిత వ్యవస్థలను ఎలా కట్టడి చేయాలో తెలియని అస్పష్టతతో గందరగోళపడుతోంది. సరైన మార్గనిర్దేశకత్వం లేకుంటే సామాజిక పునాదులకే ఎఐ సవాల్ విసురుతుందన్న విషయం సర్వవిదితమే. అన్ని రంగాల్లో ఎఐ ప్రభావం గణనీయంగా కనిపిస్తోంది. ఆరోగ్య వ్యవసాయ రంగంలో ఇప్పటికే కృత్రిమ మేధ సహాయంతో అద్భుతాలు జరుగుతున్నాయి. ఇవి భారత్‌లో కళ్లెదుట కన్పిస్తున్నాయి. వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనకు ఎఐ అతి కీలకంకానుంది. దేశంలో పట్టణ, గ్రామీణ అంతరాలను తగ్గించి అందరికీ సమానావకాశాల కల్పనకు దోహదం చేయడం ద్వారా సమ్మిళిత వృద్ధి సాధ్యమై మానవ, వికాసం కల్గుతుందని వ్యూహకర్తలు అభిప్రాయపడుతున్నారు. భారత్ విషయానికి వస్తే ఆరోగ్యరంగంలో ప్రాథమిక జిల్లా, కేంద్రాల్లోని వైద్య కేంద్రాల్లో పలు వ్యాధుల ముందస్తు గుర్తింపు విషయంలో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు ఆరోగ్యాభ్యుదయాన్ని పెంపొందిస్తున్నాయి. దీని పర్యవసానంగా జనంలో రోగనిరోధకత స్థాయిలు పెరుగుతాయి. విద్యారంగంలో విద్యార్థుల మనోవికాసానికి బాగా ఉపయోగపడుతున్నాయి. సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సజావుగా చేరుతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థల పారదర్శకత పెంపులో ప్రాధాన్యత కలిగిన సేవలను అందుకోగలుగుతున్నాము. ప్రాచీన రాత ప్రతుల డిజిటలీకరణ వంటి అంశాలో భారతీయ వారసత్వ సంపద సంరక్షణలో కీలక పాత్ర వహిస్తోంది. ఇవన్నీ తెలిసినవి. తెలియని వైవిధ్యతలు ఎన్నెన్నో ఉన్న రోజుల్లో కృత్రిమ మేధ వ్యాప్తి అంతుపట్టలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ప్రపంచంలో అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సు జరుగుతున్న తరుణంలో అనేక వికారాలు కూడా బయటపడుతున్నాయి. సుప్రీం కోర్టులో ఎఐ టూల్స్‌తో రూపొందించబడిన ఓ పిటిషన్ విషయంలో న్యాయమూర్తులు తల్లడిల్లిపోయారు. అవాంఛనీయ కాల్పనిక తీర్పులను ఉదహరిస్తూ తయారైన పిటిషన్లను చూసి ఆవేదన వ్యక్తంచేశారు. మానవ మేధస్సు నుపయోగించే కళ తగ్గిపోయిందని వాపోయారు. ఇలాంటి అవాంఛితాలను కట్టడి చేసే విషయంలో మానవ మేధస్సుకు పదునుపెట్టాల్సిన అవసరం ఏమాత్రం తగ్గిపోలేదు. అంతేతప్ప అన్నీకృత్రిమ మేధతోనే జరుగుతాయని, మనం చేసే పని ఏమీఉండదని మానవుల్లో అభిప్రాయం కలిగితే జాతి నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. ఎఐ మానవ సామర్థ్యాలను ఎంత మెరుగుపరి చినా అత్యంత కీలకమైన తుది నిర్ణయాధికారం వ్యక్తుల దగ్గరే ఉండాలి. డిఫ్‌ఫేక్ వీడియోలపైన ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐతోసృష్టించే ఎలాంటి కంటెంట్‌కైనా వాటర్‌మార్కింగ్, డేటా రక్షణ వాటిజాగ్రత్తలు అవసరమంటున్నారు. ఢిల్లీలో జరిగిన ఎఐ సదస్సుకు 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే థీమ్‌తో ప్రపంచ మానవాళి సౌఖ్యానికి ఎఐ పురోగమనాన్ని స్వాగతించదగిన పరిణామం. ప్రపంచ భవితకు ఎఐ అనే వాదంతో ఈ సమ్మిట్‌లో పాల్గొంటారు. కనుక భారత్ లక్ష్యం నెరవేరినట్లే!

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడడం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.

సర్వేపల్లి రాధాకృష్ణన్

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

వి.జాన్సన్

ప్రజావాక్కు

పెరుగుతున్న వాయుకాలుష్యం

పట్టణాలు నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న వాయు, ధ్వని, నీటి, ఆహార కాలుష్యం ప్రణాంతకమవుతున్నాయి. పెరుగుతున్ననగర జనాభాతో పాటు విపరీతంగా పెరుగుతున్న ప్రాణాంతక జబ్బులకు కారణం కాలుష్యంహనాలు వాయు కాలుష్యానికి ముఖ్యకారణం. దానికి తోడు వాహనాల నుండి విడుదల అయ్యేపొగమీద సరైన నియంత్రణ లేకపోవడం. వీధుల్లో వ్యర్థాలనుతగులబెట్టడంమరోముఖ్యమైనకారణం. పబ్లిక్ స్థలాల్లో ధూమపానం కూడా ఒకటి. మన భాగ్యనగరం కూడా ఢిల్లీతోకాలుష్యంలో పోటీ పడుతోంది. వాయునాణ్యత నగరంలో విపరీతంగా పడిపోతుంది. దీర్ఘకాలికజబ్బులు కేన్సర్‌లాంటి ప్రాణాంతక జబ్బులు విపరీతంగా పెరగడానికివాయుకాలుష్యంప్రధాన కారణం.

- డా.తండు మురళీమోహన్, హైదరాబాద్

ప్రయాణ ఇక్కట్లు

ఏపిలో ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా స్త్రీలు అతి తక్కువఖర్చుతో ఇంటిపనులకు చెందిన ప్రయాణాలు చేయగలుగుతున్నారు. కానీప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలకు జిల్లా ప్రధాన కేంద్రం డిపో నుండి రాత్రి కనీసం 9 గంటల వరకు బస్సులు ఉండేవి. ఇప్పుడు అవి 7 గంటలతోనే ముగుస్తున్నవి. పట్నంలో ఏదో పని ఆలస్యం అయినప్పుడు ఆటో ద్వారా వచ్చేందుకు డ్రైవర్లు ముందుగానే సర్వీసు ఆపేస్తున్నారు. వారిని మనం ప్రశ్నించే పరిస్థితి లేదు. బస్సులకొరత ఉన్నప్పటికీ కనీసం పది గంటలలోగా గ్రామం చేరుకునే విధంగా ప్రభుత్వం, డిపో అధికార్లు ఏర్పాటు చేయడం ఎంతో అవసరం.

- బొల్లోజు మేఘానాదం, విశాఖపట్నం

దివ్యాంగులకు న్యాయం చేయాలి

దివ్యాలాంగుల భూమి కబ్జాలు చేసిన వారిపై వికలాంగుల చట్టం 2016ప్రకారం చర్యతీసుకోని శిక్ష విధించాలి. దివ్యాలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలం కబ్జాలు చేస్తే దివ్యాంగులు రెవిన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు, ఫిర్యాదుచేసినా న్యాయం జరగడంలేదు. నెలలు, సంవత్సరాలు తిరిగితిరిగి విసిగివేసారిపోతున్న రెవిన్యూ అధికారులు కాలనీకీ సంబంధించిన రికార్డ్‌లు లేవని తప్పించుకుంటారు. దివ్యాంగులకు న్యాయం చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

సరైన నిర్ణయం కాదు

పాతపద్ధతిలోనే వందేమాతరం గీతాన్ని కొనసాగించాలి, ఆవు మూత్రం పార్లమెంట్‌లో ప్రతిరోజుచల్లాలి, గాయత్రీ మంత్రాన్ని ప్రార్థనా గీతంగా పెట్టాలి. లౌకికవాదం అనేపదాన్ని రాజ్యాంగం నుండి తొలగించాలి, మనుస్మృతిని రాజ్యాంగంగా పెట్టాలి , చరిత్రతొలగించి పుక్కిటి పురాణాలను విద్యార్థులకు పాఠ్యాంశాలుగా పెట్టాలి. ఇదే కేంద్ర మానసికరోగం. అందుకోసమే 150 సంవత్సరాలుగా వస్తున్నవందేమాతరం గీతాన్ని మారుస్తుంది. ఏమతం, ఏదేవత, ఎ దేవుడూ అవసరంలేదనే హేతువాదులు కూడా ఉన్న దేశంలో దుర్గాదేవిని కొలుస్తూ ఉన్న గీతాన్ని ఎలా ఆలపిస్తారు? వందేమాతరం పై బిజెపి తీసుకున్న నిర్ణయం సరైనదికాదు. దేశంలో మతోన్మాదాన్ని పెంచుతుంది. గతంలో ఎలా ఈ గీతాన్ని ఆలపించేవారో అలాగే 52 సెకండ్లలోనే ముగించాలి. అయినా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఉపయోగకరంగా, దేశ అభివృద్ధికిదోహదపడేలా ఉండాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

సోలార్ విద్యుత్‌పై దృష్టి

భారతదేశం ఇంటర్నేషనల్ సోలార్ అలియాన్స్‌ను ప్రతిపాదించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ అందించడం అది కుడా తిరిగి రూపొందించగలిగే లేదా తిరిగి పొందగలిగే రూపంలోనిది కావడం. ఫాసిల్ ఫ్యూయల్ కాకుండా తిరిగి పొందగలిగే వనరుల నుండి విద్యుత్ తయారు చేయడం ముఖ్యం. అంత మాత్రమే కాదు భూమి మీద వేడి పెరగడం కాలుష్య కాసారాలుగా నగరాలు మారడం గమనించవచ్చు. దానికి ఢిల్లీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఇలా మారడానికి కారణం ఏమిటిఅని ఆలోచించకుండా ఎక్కువ ఆదాయం కలిగిన దేశాలు ఉదాహరణకు అమెరికా వంటి దేశాలు బాధ్యతరాహితంగా మారడం గమనించవచ్చు.

- భారత అవినాష్ , జనగామ

మద్యనిషేధంపై అవగాహన పెంచాలి

భారతదేశం వంటి విభిన్న సాంస్కృతిక దేశంలో మద్యం వినియోగం ఎప్పటినుంచో సామాజిక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలమై ఉంది. మద్యం తాగడం వ్యక్తిగత నిర్ణయమని కొందరుఅంటారు, కానీ దానిప్రభావం సమాజంపై తీవ్రమైనది. గృహహింస, రోడ్డుప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, పేదరికం మద్యాసక్తి వల్లే పెరుగుతున్నాయి. మద్యం వ్యసనం మన సమాజాన్ని నిశ్శబ్దంగా కరిగిస్తున్న రుగ్మత.

-ఎం.నాగరాజు, హైదరాబాద్

వినమ్ర ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

అవినీతికి తెరపడేదెప్పటికి?

మనదేశంలో అవినీతిని అరికట్టడానికి బాధ్యతాయుతమైన పౌరులు, పాలకులు, సమాజంలో నీతి నిజాయితీపై అవగాహన కల్పించడం, పాఠశాల స్థాయి నుండి విలువలతో కూడిన విద్యతో పాటు అవినీతిపై అవగాహన కల్పించడం, ఈగవర్నెన్స్ సాంకేతికత, కఠినమైన చట్టాలు, పారదర్శకత, బాధ్యతాయుత ఉద్యోగస్వామ్యము లాంటివి అవసరం. ఎలక్ట్రానిక్ మనీ, డిజిటల్ లావాదేవీలు, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్, ఈ టెండరింగ్, సత్వర సమాచార హక్కు చట్టం లాంటి వాటి ద్వారా అవినీతిని తగ్గించవచ్చు. ప్రభుత్వ సేవ లను డిజిటల్‌మయం చేయడం వలన ప్రజలు, అధికారుల మధ్య ముఖాముఖి సంబంధాలను పరిమితం చేయడం చేత అవినీతిని తగ్గించవచ్చు. గవర్నమెంట్ ఈ మార్కెటింగ్ విధానం చేత మార్కెట్లలో దళారీల వ్యవస్థలు పరిమితం చేసీ అవినీతి తగ్గించవచ్చు.

డా. కావలి చెన్నయ్య

జర్మనీలోని బెర్లిన్ కేంద్రంగా పనిచేసే ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ 182 దేశాల అవినీతిని పరిగణనలోకి తీసుకొని తయారుచేసిన నివేదిక కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (సిపిఐ) ప్రకారం అవినీతి సూచిలో స్వల్పంగా మెరుగుపడి భారత్ 39 స్కోర్‌తో 91వ ర్యాంకులో నిలిచింది. గత సంవత్సరంతో పోలిస్తేభారత్ స్థానం స్వల్పంగా మెరుగుపడినట్లు తెలుస్తున్నది. 2024 నివేదిక ప్రకారం 96 ర్యాంకులో నిలిచింది అంటే 2025 నివేదిక ప్రకారం ఐదు స్థానాలు మెరుగుపరచుకొని 96నుండి 91కి చేరుకుంది. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సూచిలో ఏ దేశానికైనా 100 స్కోరు ఉంటే వాటిని అవినీతిరహిత దేశంగా పేర్కొనవచ్చు. 0(జీరో) స్కోరు ఉంటే తీవ్రమైన అవినీతి ఉన్నట్టు. ఈ సంవత్సరం ప్రపంచ సగటు స్కోరు 42కాగా ఆసియా పసిఫిక్ సగటు స్కోరు 45గా నమోదయింది. భారతదేశ సగటు మాత్రం ఈ రెండు సగటుల కంటే తక్కువగా అంటే 39గా ఉండడం గమనించవచ్చు. గత 10 సంవత్సరాలుగాట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్ సలహాదారు ఇల్హం మొహమ్మద్ అభిప్రాయం ప్రకారం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అవినీతి నిరోధక చర్యల ప్రగతి చాలా నెమ్మదిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలలో అవినీతి, లంచగొంటితనం, ప్రభుత్వ పాలనా పనితీరుపై భారీ ఎత్తున నిరసనలు, అల్లర్లు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ప్రదేశంలోని చాలా దేశాలలో జవాబుదారి తనంలేని నాయకత్వం, బలహీనమైన చట్టాలు, నిధుల వినియోగంలో పారదర్శకత లోపించడంతో సుపరిపాలనను దెబ్బతీస్తున్నాయి అని ఇల్హామ్ మొహమ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. దక్షిణాసియా దేశాలైన బంగ్లాదేశ్ 24స్కోర్‌తో 150వ స్థానంలో, పాకిస్థాన్ 28 స్కోర్‌తో 135వ స్థానంలో ఉండగా అత్యంత తక్కువ అవినీతి గల దేశంగా డెన్మార్క్ వరుసగా 7వ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత అవినీతి రహిత దేశంగా ప్రథమ స్థానంలో నిలిచింది. సీపీఐ ఇండెక్స్‌లో ఆ దేశానికి 90 స్కోరు లభించింది. తర్వాతి స్థానాల్లో ఫిన్లాండ్(88), సింగపూర్(84), న్యూజిలాండ్ (83), లక్సెంబర్గ్(81), నార్వే(81), స్విట్జర్లాండ్(81), స్వీడన్(80), నెదర్లాండ్స్ (78), ఆస్ట్రియా(77) చోటు సంపాదించుకున్నాయి. నివేదికల ప్రకారం పశ్చిమ ఐరోప దేశాలలో అవినీతి తక్కువగా కనిపిస్తుంది. తూర్పు ఐరోపా, మధ్య ఆసియా దేశాలలో కూడా అవినీతి ఎక్కువేనని నివేదికలు చెబుతున్నాయి. అతి ఎక్కువ అవినీతి గలిగిన దేశాలు సోమాలియా, దక్షిణ సుడాన్, సిరియా, వెనిజులా, ఎరిత్రియ లాంటి దేశాలు చాలానే ఉన్నాయి. ప్రపంచవ్యాప్త అవినీతి వలన ప్రపంచ జిడిపిలో సుమారు 5ట్రిలియన్ యుఎస్ డాలర్లు నష్టపోతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. మనదేశంలో అవినీతిని అరికట్టడానికి బాధ్యతాయుతమైన పౌరులు, పాలకులు, సమాజంలో నీతి నిజాయితీపై అవగాహన కల్పించడం, పాఠశాల స్థాయి నుండి విలువలతో కూడిన విద్యతో పాటు అవినీతి పై అవగాహన కల్పించడం, ఈ గవర్నెన్స్ సాంకేతికత, కఠినమైన చట్టాలు, పారదర్శకత, బాధ్యతాయుత ఉద్యోగస్వామ్యము లాంటివి అవసరం.

ఎలక్ట్రానిక్ మనీ, డిజిటల్ లావాదేవీలు, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్, ఈ టెండరింగ్, సత్వర సమాచార హక్కు చట్టం లాంటి వాటి ద్వారా అవినీతిని తగ్గించవచ్చు. ప్రభుత్వ సేవలను డిజిటల్‌మయం చేయడం వలన ప్రజలు, అధికారుల మధ్య ముఖాముఖి సంబంధాలను పరిమితంచేయడం చేత అవినీతిని తగ్గించవచ్చు. గవర్నమెంట్ ఈమార్కెటింగ్ విధానం చేత మార్కెట్లలో దళారీల వ్యవస్థలు పరిమితం చేసి అవినీతి తగ్గించవచ్చు. ప్రభుత్వ అనుమతులు, నిబంధనల సరళీకరణ ప్రక్రియలు, ఈప్రొక్యూర్మెంట్ లాంటి పద్ధతులను పాటించి పారదర్శకతలు పెంచవచ్చు. కఠినమైన చట్టాలను అమలు చేయడంవలన ప్రజలను అవినీతి అంటే భయం ఏర్పడి, అవినీతికి దూరంగా ఉండే అవకాశం ఏర్పడుతుంది. చట్టాల పరంగా చూసినప్పుడు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ 1988, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ 1988 మొదలైన చట్టాలను కఠినంగా అమలు చేయడం. సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్దిదారులకు చేరేటట్లు ఆధార్ ద్వారా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం వలన మధ్యవర్తుల ప్రమేయం తగ్గిపోతుంది. అవినీతిని బయటపెట్టే వారిని రక్షిస్తూ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించడం, అవినీతికి పాల్పడిన వారి పైన కఠినచర్యలు తీసుకోవడానికి గాను అవినీతి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు వేగవంతమైన న్యాయ విచారణ వ్యవస్థను సమకూర్చాలి. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్ననాటి నుండి పాపబీతి గురించి వివరించాలి. అవినీతి అనేది వివిధ రకాల పద్ధతులతో అనగా లంచం, దుర్వినియోగం, బంధుప్రీతి, దోపిడీ, కిక్ బ్యాంకులు, మోసం, మనీలాండరింగ్ ద్వారా జరుగుతున్నది. 2007నుండి దేశంలో అవినీతికి వ్యతిరేకంగా ఇండియా అగెనెస్ట్ కరప్షన్(ఐఎసి) అనే స్వచ్ఛంద సంస్థలో విభేదాల కారణంగా అవినీతికి వ్యతిరేకంగా అరవింద్ కేజ్రీవాల్ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీపార్టీ ఏర్పాటు అయింది. అవినీతికి వ్యతిరేకంగా ఏర్పాటు అయినా మొదటి పార్టీగా ఎపిపిను గుర్తించవచ్చు. (టిఐఐ)ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ ఇండియా అనేస్వచ్ఛంద సంస్థ అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తూ దేశంలోని సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న అవినీతి సమస్యలను అర్థం చేసు కోవడంలోను, విస్తృతమైన అవగాహన నైపుణ్యాలను కలిగి ఉన్నది. దేశంలో ప్రముఖమైన అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు అన్నా హజారే న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అవినీతికి వ్యతిరేకంగా నిరాహార దీక్ష ప్రారంభించడం వలన ఈఉద్యమం కొత్తపుంతలు తొక్కింది. జన లోక్‌పాల్ బిల్లును పాస్‌చేయించి అవినీతిని నిర్మూలించాలని ఈ ఉద్యమ అంతిమ లక్ష్యం. 2005 ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేష నల్ సంస్థ నివేదిక ప్రకారం మనదేశంలో 62 మంది, 2008 నివేదిక ప్రకారం 50మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో లంచాలు ఇచ్చి పని చేయించుకున్న వారేనని తెలుస్తున్నది. దేశంలో అవినీతికి కారణాలను విశ్లేషిస్తే అపారదర్శక బ్యూరోక్రసి, విచక్షణ అధికారాలు గల్గిన ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు, అధిక నిబంధనలు కలిగిన వ్యవస్థ, సంక్లిష్టమైన పన్ను లైసెన్సింగ్ విధానం, కొన్ని వస్తువులు సేవల పంపిణీ పై ప్రభుత్వ నియంత్రణలో ఉన్న సంస్థల గుత్తాధిపత్యం పారదర్శక ప్రక్రియ చక్కగా లేకపోవడం, ముఖ్యంగా చాలామంది ప్రజలు చైతన్యవంతులు కాక అవినీతిని ఎదిరించకపోవడం లాంటి కారణాలుగా గుర్తించవచ్చు. దేశంలో అవినీతిని నిర్మూలించడానికి 1964లో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఏర్పాటు చేశారు. దీనికి 2003 లో చట్టబద్ధ హోదా కల్పించారు. ప్రభుత్వ పనులకు చట్ట విరుద్ధంగా డబ్బులు తీసుకోవడం, పనులను చేయడానికి అనైతిక పద్ధతులను అవలంబించడం, ప్రభుత్వ అధికారులు ప్రజల నుండి పనుల నిమిత్తం అక్రమంగా డబ్బులు తీసుకోవడం లాంటివి అరికట్టడంలో సివిసి పనిచేస్తుంది. ఏది ఏమైనా ప్రజలు, ప్రభుత్వాలు, వ్యవస్థలు కలిసికట్టుగా అవినీతి రహిత దేశానికి పాటుపడాలి. ●

శ్రీవారి సులభదర్శనం కోసం నిరీక్షణ

అప్పన్న గొనప

తిరుమల శ్రీవారి దర్శనం సామాన్యులకు మృగ్యం అవుతోందా? అనే ప్రశ్న ఈ మధ్యకాలంలో భక్తుల మనసుల్లో కలుగుతున్న ఆవేదనను ప్రతిబింబిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆధ్యాత్మిక ఆశ్రయంగా నిలిచిన తిరుమల తిరుపతి దేవస్థానాలు నిర్వహిస్తున్న తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిరోజూ వేలాది మంది భక్తులతో కిటకిటలాడుతోంది. పర్వదినాలు, సెలవుదినాలు, ప్రత్యేక ఉత్సవాల సమయంలో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఇంతటి విస్తారమైన భక్త సమూహాన్ని సమర్థంగా నిర్వహించడం ఒక మహత్తర బాధ్యత. అయినప్పటికీ, సాధారణ భక్తుడి అనుభవం ఎంతవరకు సౌకర్యవంతంగా ఉందో సమీక్షించాల్సిన అవసరంకనిపిస్తోంది. పాలక మండలి బాధ్యతలు స్వీకరించి దాదాపు రెండేళ్లు కావస్తున్న సమయంలో దర్శన వ్యవస్థలో గణనీయమైన మార్పులు ఆశించిన స్థాయిలో కనిపించలేదనే భావన వ్యక్తమవుతోంది. ఒక గంటలో ఉచిత దర్శనం అనే భావన ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, అనేక సందర్భాల్లో క్యూలైన్లలో వేచిచూసే సమయం ఎక్కువగానే ఉంటోంది. ముఖ్యంగా రద్దీ రోజుల్లో భక్తులు గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. ఇది చిన్న పిల్లలతో, వృద్ధులతో వచ్చే కుటుంబాలకు కష్టసాధ్యంగా మారుతోంది. ఉచిత దర్శనం అందరికీ సమాన అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ, ప్రాక్టికల్ అమలులో మరింత సమన్వయం అవసరం అనిపిస్తోంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు మూడు నెలలముందుగానే ఆన్‌లైన్‌లో విడుదలవుతున్నాయి. డిజిటల్ విధానం వేగవంతమైనదే అయినప్పటికీ, విడుదలైన కొద్దిసమయంలోనే టికెట్లు పూర్తవుతున్నాయి. దీనివల్ల అనేక మంది భక్తులు బుకింగ్ పొందలేక నిరాశ చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల భక్తులకు, సాంకేతిక పరిజ్ఞానం లేనివారికి ఇది ఒక సవాలుగా మారుతోంది. ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను మరింత సులభతరం చేసి, సమాన అవకాశాలు కల్పించే విధంగా అదనపు స్లాట్లు లేదా పరిమిత ఆఫ్‌లైన్ కోటాలను పరిశీలించడం సముచితం. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా కూడా పూర్తిగా ఆన్‌లైన్‌కు పరిమితమవడంతో, అందరికీ సమానంగా అందుతోందా అన్న అంశం విశ్లేషణకు అవసరం. కోటా విడుదలైన వెంటనే పూర్తవుతుండటంతో అనేక కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి వస్తోంది. భౌతికంగా కొండపై పరిమిత టోకెన్లు ఇవ్వడం, లేదా జిల్లా కేంద్రాల్లో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు. సిఫార్సు దర్శనాలు, విఐపీ కోటాలు కూడా సమతుల్యంగా నిర్వహించాల్సిన అంశాలుగా ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, దాతలకు ప్రత్యేక సదుపాయాలు ఉండటం పరిపాలనా పరంగా సాధారణమే. అయితే రోజువారీగా కోటాల వివరాలు, వినియోగ శాతం వంటి సమాచారం పారదర్శకంగా అందిస్తే అపోహలు తగ్గుతాయి. దర్శన వ్యవస్థలో సమానత్వం అనేభావన బలపడటానికి ఇది అవసరం. జిల్లా కేంద్రాల్లో ఒకప్పుడు పనిచేసిన ఈదర్శన్ కౌంటర్లు ఇంకా పునఃప్రారంభం కాలేదు. భక్తులు తమప్రాంతాల్లోనే టోకెన్లు పొందేఅవకాశాన్ని పునరుద్ధరించడం ద్వారా డిజిటల్ డివైడ్ తగ్గించవచ్చు. ప్రతి జిల్లాలో కనీసం ఒక అధికారిక బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తే గ్రామీణ, పేదభక్తులకుసౌలభ్యం కలుగుతుంది. వేసవి సెలవులు, పర్వదినాల సమయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరుగుతుంది. ఈరద్దీని ముందుగానే అంచనా వేసి, టైమ్‌స్లాట్‌లను పెంచడం, వసతి సామర్థ్యాన్ని తాత్కాలికంగా విస్తరించడం, ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం వంటి చర్యలు అవసరం. డేటా ఆధారిత ప్రణాళికలతో ముందస్తు ఏర్పాట్లు చేస్తే క్యూలైన్లలో ఒత్తిడి తగ్గించవచ్చు. గత ఏడాదిన్నర కాలంలో ముగ్గురు ఈవోలు మారడం పరిపాలనా స్థిరత్వంపై ప్రభావం చూపిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఒకవిశాల ఆధ్యాత్మిక సంస్థలోదీర్ఘకాల ప్రణాళికలు అమలు కావాలంటే స్థిరమైన నాయకత్వం అవసరం. ప్రతి అధికారి ప్రారంభించిన సంస్కరణలు పూర్తి స్థాయిలో అమలుకావాలంటే నిరంతర కొనసాగింపు అవసరం. భక్తుల సౌకర్యాల కోసం రూపొందించిన ప్రణాళికలు మధ్యలో నిలిచిపోకుండా నిరంతరపర్యవేక్షణ ఉండాలి. ఉచిత దర్శనానికి టైమ్‌స్లాట్ టోకెన్ విధానాన్ని విస్తరించడం, ప్రత్యేక దర్శనస్లాట్లను అవసరానికి అనుగుణం

మానవత్వం చాటుకున్న హెచ్ఆర్ఏజె సంస్థ

బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తాడిపత్రిలోని కెనరా బ్యాంకులో గోల్డ్ లోన్ అకౌంటు ఉన్న రాంమోహన్ ప్రాణాపాయ స్థితిలో ఐసియులో వుండగా అతని యొక్క గోల్డ్ లోన్ మొత్తం వడ్డీతో సహా క్లోజ్ చేసుకుని వెళతామని మా బంగారు మాకు ఇవ్వండని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి భార్య నాగరత్న కుటుంబ సభ్యులు బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క వివరాలు బ్యాంకు యొక్క ఆన్‌లైన్‌లో చెక్ చేయగా అతనికి తిమ్మంపల్లిలోని మరొక అకౌంట్‌లో పొలంకు సంబంధించిన క్రాఫ్ లోన్ ఉన్నందువల్ల ఆ పొలానికి సంబంధించిన తిమ్మంపల్లిలోని బ్రాంచ్‌లో క్రాప్ లోను క్లియర్ చేసుకొని ఇక్కడికి వస్తే మీ గోల్డ్ తిరిగి ఇస్తామని చెప్పారు. దీంతో బాధితులు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ స్టేట్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతికి సమాచారం ఇవ్వగా వెంటనే స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కరనాయుడు. హెచ్ఆర్ఏజె సభ్యులు శంషాద్. రేష్మ. షాహీనాలు బ్యాంకు వద్దకు చేరుకొని కెనరా బ్యాంకు మేనేజర్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి గురించి వివరించి ఆయనకు సహకరించాలని కోరారు. కెనరా బ్యాంకు మేనేజర్ మానవతా దృక్పథంతో అర్థం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి వారి బంగారముకు సంబంధించిన డబ్బులు కట్టించుకొని వారి బంగారం వారికి అందజేశారు. దీంతో ప్రాణాపాయస్థితిలో ఉన్న రాంమోహన్ కుటుంబసభ్యులు హెచ్ఆర్ఏజే సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ

విద్యార్థిలకు సైకిళ్లు అందచేసిన దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు వద్ద వున్న సాగర్ సిమెంట్స్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం పి.వెంగన్నపల్లి జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. బాలికా విద్యను ప్రోత్సహించే దిశగా అలాగే రవాణా సౌకర్యం లేక పాఠశాల మానేసే పరిస్థితిని నివారించేందుకు తమ సామాజిక బాధ్యతగా సాగర్ సిమెంట్స్ వారు 20 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినులు రవాణా ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్లను అందజేస్తున్నామన్నారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు ఈ సైకిళ్లను తిరిగి పాఠశాలకు అప్పగించాలని తద్వారా తరువాత బ్యాచ్ విద్యార్థినులకు ఇవి ఉపయోగపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కాశెప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచు, సాగర్ సిమెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

యాడికి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ వద్ద వున్న అమీనా ఆప్టికల్స్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కానవచ్చింది. నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన 80 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పేస్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 22 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి నిర్వాహకులు సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అశ్వవాహనంపై బుగ్గరామలింగేశ్వరుడు

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి బుధవారం రాత్రి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అలాగే రాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సాధువులకు అన్నదానం ఏర్పాటు

గుడిబండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సాధువులకు తనవంతు సాయంగా తిమ్మళాపురం బి హెచ్ రాయుడు అన్నదానం చేశారు. మండల పరిధిలోని తిమ్మళాపురం గ్రామానికి చెందిన హెచ్ హరీష్,పవిత్రలు హేమావతి సిద్దేశ్వర స్వామి సిడిమాను ఉత్సవంలో పాల్గొని స్వామి సన్నిధి ముంగిట ఉండే యాచకులు, సాధువులకు ఉదయం అల్పాహారం, తాగునీరును రాయుడు మనవడు ధృవ చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా యాచకులు,సాధువులు మాట్లాడుతూ దేవుని దర్శనార్థం వచ్చేవారు తమకు ఏ రూపాయో రెండు రూపాయలో వేసి వెళ్ళిపోతుంటారని, అయితే ఇలా మా ఆకలి బాధను అర్థం చేసుకొని ఉదయాన్నే అల్పాహారం అందించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తూ ఆ దేవుడి ఆశీస్సులు చిన్నారికి సదా ఉండాలని నిండు మనస్సుతో ఆశీర్వదించారు.

నగరంలో రెచ్చిపోతున్న చైన్‌స్నాచర్లు

- మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురంలో బుధవారం సాయంత్రం మహిళ మెడలోని బంగారు చైనును దొంగలు లాక్కెళ్లారు. స్థానిక నాయక్ నగర్‌లోని ఎస్.టి.హాస్టల్ ఎదురుగా ఉన్న ఇంట్లో సౌజన్య అనే మహిళ సాయంత్రం ఇంటి ముందర కసువు ఊడుస్తుండగా ద్విచక్రవాహనంలో వచ్చిన ఇద్దరు దుండగులు ఆమెను క్రిందకు తోసి మెడలోని దాదాపు నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కువెళ్లారు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ట్రాక్ పనులను పరిశీలించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

ధర్మవరం రైల్వే ట్రాక్ పనులను పరీక్షించిన డిఆర్ఎం గుప్తా

గుంతకల్. రైల్వే ఫిబ్రవరి : 18 ప్రభాత వార్త :

గుంతకల్ రైల్వే డివిజన్ లో ధర్మవరం యార్డ్ పునర్వ్యవస్థీకరణ (రిమోడలింగ్) పనుల ఫేజ్3 కమిషనింగ్‌కు సంబంధించిన నాన్ ఇంటర్‌లాకింగ్ పనులను ట్రాలీ పై వెళుతు జరుగుతున్న పనులను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, సన్నద్ధతను అంచనా వేసి, సురక్షితమైన మరియు సాఫీగా కమిషనింగ్ జరగేందుకు అవసరమైన అన్ని భద్రతా మరియు ఆపరేషనల్ ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్, బియ్యం మణికంత, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ శ్రీనిబాస్ మరియు అధికారులు పాల్గొన్నారు.

ఫార్మర్ విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోండి

రొద్దం. ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఈ నెలాఖరులోపు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో ఐడి పొందని రొద్ద మండలం రైతులందరూ చేయాలని రిజిస్ట్రేషన్ కచ్చితంగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ ఒక ప్రకటనలో తెలియజేశాడు ఈ సందర్భంగా రైతులకు తెలియజేస్తూ మండల పరిధిలోని సుమారు 1850 మంది రైతుల లిస్టు ఫార్మర్ విశిష్ట సంఖ్య లేని వారి జాబితా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్ని రైతు సేవా కేంద్రంలో ఆయా రైతుల జాబితా అందుబాటులో ఉంచామని రైతులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశామని ప్రతి ఒక్క ప్రభుత్వ పథకానికి విశిష్ట సంఖ్య నెంబర్ తో ముడిపడి ఉంటుందని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే డ్రిప్పు స్ప్రింక్లర్లు ఎరువులు వ్యవసాయ పరికరాలు పనిముట్లు సబ్సిడీ లు పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.

నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

డివిజన్ లోని పోలీసు అధికారులతో మాట్లాడుతున్న డీఎస్పీ హేమంత్ కుమార్

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిదిలోని సీఐ, ఎస్ఐలకు నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పునరావృతం నేరాలకు పాల్పడుతున్న నింధీతుల కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. పునరావృత నేరాల్లో పాల్గొంటున్న నిందితులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై బైండోవర్ ఫార్పీచర్ చర్యలు, ఎక్స్టర్నమెంట్ ప్రక్రియలు, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బారీ జరిమానాలు విదించడమే కాకుండా రిమాండ్ కు పంపించే చర్యల ద్వారా భవిష్యత్తులో నేరాలను అరికట్టాలని సూచించారు.ప్రజా శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో సీఐలు రెడ్డప్ప, శ్రీదర్, ప్రభాకర్, సునీత,శివరాముడు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు బూత్ లెవల్ స్థాయిలో కష్టపడాలి...!

మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అద్యక్షులు జీఎంశేఖర్

ధర్మవరం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

బారతీయ జనతాపార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు బూత్ లెవల్ స్థాయిలో కష్టపడాలని బీజేపీ జిల్లా అద్యక్షుడు జీఎంశేఖర్ అన్నారు.రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జింకాచంద్ర అధ్యక్షతన సమస్థాగత విషయాలపై బుధవారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశం లోజీఎంశేఖర్ మాట్లాడుతూ... బూత్ కమిటీలు పూర్తకానీ చోట పూర్తీ చేయాలన్నారు. శక్తి కేంద్రాల ఇన్చార్లకు, వార్డు ముఖ్యనాయకులకు చెప్పటం జరిగిందన్నారు. అభివృద్ధిని ప్రజల్లోకితీసుకువెళ్లేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంబటిసతీశ్ కుమార్, జిల్లా కార్యదర్శి దోలారాజారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలలో అనంతపురం పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థుల హవా

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలలో అనంతపురం పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు మంచి ప్రతిభ చాటినట్లు అనంతపురం ప్రధానోపాధ్యాయులు మార్కం డేయు లు సూరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయులైన లంక వెంకట రమణ, శేషాచార్యులు, నాగరాజు, సాయిశ్రీ, సురేష్‌లు న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు.

బి ఓ డి ల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏవో లక్ష్మీప్రియ

నల్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని బుధవారం వ్యవసాయ కేంద్రం నందు ఏవో లక్ష్మీప్రియ ఆధ్వర్యంలో వ్యవసాయానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఏవో లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు సేంద్రియ ఎరువులో వినియోగం మట్టి పరీక్షల ద్వారా ప్రాముఖ్యత వంటివి ఆర్టికల్చర్ పంటల ప్రోత్సాహం మార్కెటింగ్ అవకాశాలు శాస్త్రీయ పద్ధతులు అనుసరించి దిగుబడులు పెంచుకోవాలని అధికారులకు సూచించారు అదేవిధంగా రైతుల ప్రయోజనాలు మరియు ఉపయోగ విధానం గురించి వివరించారు ఫార్మర్ చాట్ యాప్ ద్వారా రైతులకు పంటలపై తగిన తక్షణ సలహాలు ఎరువుల వినియోగం పురుగుల మందుల సమాచారం తెలుసుకోవచ్చని రైతు పండించిన పంటల మార్కెటింగ్ ధరలు వివరాలు పొందవచ్చునని రైతు వేసిన పంట సమస్యలకు ఫోటో ద్వారా పరిష్కార సూచనలు పొందవచ్చునని. ప్రతి గ్రామంలోనూ ఎస్ హెచ్ జి, సభ్యులకు ఫార్మర్ చాట్ యాప్ ఇన్స్టాల్ చేసి ఇవ్వాలని యాప్ ద్వారా ఎక్కువమంది రైతుల కు ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం జయంతి, ఆర్టికల్చర్ కే లావణ్య, డిజిటల్ గ్రీన్ ట్రస్టు శ్రీకాంత్, సిసి హనుమంతు, జెడ్ఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు,

అన్నదాన కార్యక్రమంకు బియ్యం బస్తాల వితరణ

బియ్యం పాకెట్లు పంపిణీ చేస్తున్న వైద్య శాల సిమ్స్ ఎండి నిస్సార్ అహ్మద్

కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

భగవాన్ అవతార్ మెహర్‌బాబా 136వ జయంతి సందర్భంగా సిమ్స్ ఆసుపత్రి ఎండి నిస్సార్ యాసిన్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి భోజన సౌకర్యాన్ని కల్పించారు. బుధవారం మల్లయ్యగారి పల్లిలో నిర్వహించే సిమ్స్ వైద్య శాలలో భగవాన్ అవతార్ మెహర్‌బాబా 136వ జయంతి సందర్భంగా గ్రామస్తులకు నిస్సార్ యాసిన్ చేతులు మీదుగా బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ యాసిన్ మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా తనవంతు సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రజలు అవకాశం కల్పించాలన్నారు. అనంతరం మల్లయ్యగారిపల్లి గ్రామస్తులు నిస్సార్ యాసిన్‌ఖాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య శాల సిబ్బంది, రిటైర్డ్ ఉపాధ్యాయులు మైనుద్దీన్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నల్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామానికి చెందిన ఒక దివ్యాంగుల మహిళ కుటుంబానికి తన వంతు సాయంగా డ్రిప్పు ఎంప్లాయ్ సీరం శ్రీనివాసులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. దివ్యాంగుల మహిళ డ్రిప్పు ఎంప్లాయ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం

జ్యోతులు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో బుధవారం చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తొగటవీరక్షత్రియులు ఈ జ్యోతుల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా చౌడేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతులను తలపై ఎత్తుకుని అమ్మవారి భక్తి పాటలను ఆలపిస్తూ కన్నులపండువగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి జ్యోతుల మహోత్సవాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ

లైసెన్స్‌ను పరిశీలిస్తున్న సిఐ

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని కడప రోడ్డులోని వాసవి సర్కిల్‌లో బుధవారం రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వాహనదారుల లైసెన్స్, ఆర్‌సి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీ కులను తరలించరాదన్నారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

శ్రీ సాయి గణేష్ ఎరువుల దుకాణం లైసెన్సు రద్దు

వ్యవసాయ శాఖ అధికారులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఖజానా జ్యువెలరీ సమీపంలో ఉన్న శ్రీ సాయి గణేష్ ఫర్టిలైజర్ దుకాణం ఎరువు ల లైసెన్సు రద్దు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడేరు మండలం కమ్మూరుకు చెందిన రైతు ఎరువులు కొనుగోలు చేయగా ఆ ఎరువులకు సంబంధించిన బిల్లును రైతు కు ఇవ్వక పోవడం పై దుకాణం దారునికి షోకాజ్ నోటీసు జారీ చేసి దీనిపై లోతైన విచారణ జరిపించి దీనిపై బుధవారం సంబంధించిన రైతు కు బిల్లు ఇవ్వకపోవడంపై శ్రీ సాయి గణేష్ ఫర్టిలైజర్ దుకాణం ఎరువు ల లైసెన్సు రద్దు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

రజకులకు అండగా కూటమి ప్రభుత్వం

- రజక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- బట్టల శుద్ధి యంత్రాలు పంపిణీ

వాషింగ్ మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తలుపుల,ఫిబ్రవరి18, ప్రభాతవార్త

తలుపుల మండల కేంద్రంలోని ఏటి గంగమ్మ ఆవరణంలో మండల వ్యాప్తంగా ఉన్న రజక సోదరులకు బట్టలు ఉతుక్కోవడానికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రజక కుటుంబలకు 167 బట్టల శుద్ధి యంత్రాలు మంజూరయ్యాయి. వీటిని టిడిపి నాయకులు పంపిణీ చేశారు. అనంతరం రజక సంఘం నూతన క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటిమి ప్రభుత్వంలో రజకులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రజక సోదరులు మాట్లాడుతూ తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అలాగే ధోబి ఘాట్ లు నిర్మించాలని, రజకులపై దాడిలు జరగకుండా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మేడా శంకర్, కో కన్వీనర్ వీర భార్గవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొమ్మేర క్రిష్ణ, రాజారెడ్డి, లగిడి.జయచంద్ర, రామ్మోహన, రాజశేఖర్, సాంబ సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య రజక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస, గౌరవ అధ్యక్షులు లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న రజక సంఘం మండల అధ్యక్షుడు జీవీ రమణ, నారాయణ,మండల ఉపాధ్యక్షుడు రవి, వెంకటేష్, వెంగముని, శంకర, రాము,రాంప్రసాద్, చిన్నప్ప, వెంకటరామయ్య, శివమ్మ, ఓబులమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గునారు.

చియ్యేడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

రైతులతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం పూలకుంట మరియు చియ్యేడు గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలోనిర్వహించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట నందు పంటలు ఊడలు దిగు దశనందు ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకున్నట్లయితే పొలం బాగా గుల్ల పారీ ఊడలు ఎక్కువగా వచ్చి,ఎక్కువ దిగుబడి వచ్చి,కాయ సైజు నాణ్యతగా ఉండి నూనె శాతం కూడా పెరుగుతుందాన్నారు. అలాగే ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతు ఇన్స్టాల్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము అని తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే యూబారైజెషన్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా ప్రతి రైతు మీ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలనితెలియజేసారు.ప్రతి రైతు మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్,రిజిస్ట్రేషన్, చేసుకోవాల్సిందిగా తెలియజేశారు . అలాగే ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కింద అలాట్మెంట్ చేసిన ప్రతి రైతు సేవా కేంద్రం నుంచి మట్టి నమూనాలు సేకరించి తొందరగా పంపవలసిందిగా ఆ గ్రామ ఎంపీఈఓ మరియు జడ్.బి.యన్ ఫ్ సిబ్బంది కలిసి తొందరగా పూర్తి చేయవలసిందిగా కోరడమైనది అని తెలియజేశారు. ఇక మీదట ప్రతి రైతు కూడా మీరు తమ పంటను మీరే నమోదు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బ్యాళ్ళ మురళీకృష్ణ, యు.భాగ్యశ్రీ, భరత్,యం.పి.ఈ.ఓ ప్రశాంతి ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజా గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

- తహశీల్దార్ రామనాథరెడ్డి

అమడగూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తహశీల్దార్ రామనాథరెడ్డి

ఆమడగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. ప్రజల వినతులను నేరుగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలియచేశారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

సమావేశంలో మాట్లాడుతున్న సామాజిక బృందం

నల్లచెరువు ఫిబ్రవరి18 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండలం లోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై 202425 సంవత్సరానికి సంబంధించిన సోషల్ ఆడిట్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులతో సామాజిక తనిఖీ, సమన్వయ సమావేశాన్ని చేపట్టారు. ఈ సమావేశం ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ 13పంచాయతీలలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆడిట్ చేయడం జరుగుతుందని సంబంధిత అన్ని శాఖల అధికారులు సోషల్ ఆడిట్ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి అధికారులు ఈ సీ సుబ్బారెడ్డి, టీ ఏ, ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

గాండ్లపెంట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కదిరి సబ్ డివిజన్

06ATP27_06ATP27.qxd 18-02-2026 PM 10:18 Page 1

ఉచిత కంటి వైద్య శిభిరానికి స్పందన

కంటి ఆసుపత్రికి తరలి వెళ్తున్న రోగులు

రామగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామంలో బుధవారం జిల్లా అంధత్వ ననివారణ సంస్థ, బెంగుళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 200 మంది వైద్య చికిత్సలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కోసం అవసరమైన వారికి బెంగుళూరుకు తరలించారు. గ్రామానికి కోడి రామ్మూర్తి ఈ వైద్య శిభిరానికి సహాయ సహకారాలు అందించారు. రోగులకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు ఉచిత భోజన సౌకర్యం కల్పించి బెంగుళూరు నుంచి ఆపరేషన్లు పూర్తి అయిన వారికి తిరిగి గ్రామానికి చేర్చే విధంగా బస్సును ఏర్పాటు చేశారు.

మంత్రిసత్యకుమార్ చొరవతో ధర్మవరం ఏరియా ఆస్పత్రికి అత్యాధునిక వైద్యపరికరాలు

గ్రామీణ ప్రాంతానికే సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం అందించాలన్నదే లక్ష్యం

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆస్పత్రికి వచ్చిన ఆధునాతన పరికాలను పరిశీలిస్తున్న దృశ్యం

ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్యసేవలు అందించాలనే దృఢసంకల్పంతో మంత్రిసత్యకుమా ర్యాదవ్ చొరవతో అత్యాధునిక వైద్యపరికరాలు అందించినట్టు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. ధర్మవరం ఏరియా ఆస్పత్రికి రూ.98,71,475 విలువైన అత్యాధునిక వైద్యపరికరాలు రావడంతో హరీశ్ బాబు తోపాటు ఆస్పత్రి సూపరింటెం డెంట్ తిప్పేంద్రనాయక్ బుధవారం వాటిని పర్యవేక్షించారు. హరీశ్ బాబు మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకొని ధర్మవరం ప్రాంతంలో వైద్యసేవలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగాపెట్టుకుని ఈ అత్యాధునిక పరికరాలను అందించారన్నారు. ఆస్పత్రికి అందించిన పరికరాల్లో ఫుల్లీ ఆటోమేటిక్, బయోకెమిస్ట్రీ ఎనలైజర్, 4 ప్రోబ్స్ తో కూడిన యూఎస్ జీ స్కానర్ కలర్ డాప్లర్ అల్ట్రాసౌండ్ సిస్టమ్, బీఈఆర్ఎ(బ్రెయిన్ స్టెమ్ ఎవోక్ట్ రెస్పాన్ ఆడియోమెట్రీ) విత్ ఏఎస్ఎస్ఆర్(కంప్యూటర్, ప్రింటర్) తదితర పరికరాలు వచ్చాయన్నారు. ఈ పరికరాల వల్ల రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి వీలుంటుందన్నారు.

13 నెంబర్లతో ఫార్మర్ ఐడి.. ఈ ఐడి ఉంటేనే వ్యవసాయ సబ్సిడిలు

- పిఎం కిసాన్ డబ్బులు పొందిన వారికే ముందుగా ఐడిలు

రైతులకు ఫార్మర్ ఐడిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయ సబ్సిడిలు, పథకాలు అందజేయడానికి ప్రత్యేకంగా రైతుల కోసం 13 నెంబర్లతో ఫార్మర్ ఐడిని సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఇస్తున్నట్లు ఏఓ నాగరాజు తెలిపారు. ముందుగా రైతులు పిఎం కిసాన్ పొందుతున్న రైతులకు మాత్రమే ఈ ఫార్మర్ ఐడిని ఇస్తున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు ఎలాగో ఈ ఫార్మర్ ఐడి అలాగే పని చేస్తుందన్నారు. ఈ 13 నెంబర్ల ఫార్మర్ కార్డు పొందితే, పిఎంకిసాన్, అన్నదాతసుఖీభవ, మందులు,ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, ప్రభుత్వం రైతులకు అందించే అన్ని సబ్సిడి సౌకర్యాలకు ఈ ఐడిని లింక్ చేశారని ఏఓ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో రైతులకు సంబంధించిన 1బి, అడంగల్, స్కెచ్, సర్వే నెంబర్లు తదితర వివరాలను రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి వారికి అందిస్తే ఫోన్ లింక్ అయిన ఆధార్‌కార్డును అందిస్తే ఫోన్‌కు ఓటిపి వస్తుందని, ల్యాండ్ డేటాను తీసుకుని అందులో లింక్ చేస్తే ఆర్ ఓటిపి వస్తుందని, మూడు సార్లు ఓటిపి వచ్చిన అనంతరం తహశీల్దారు, విఆర్ఓ ల్యాండ్ వివరాలను పరిశీలించిన అనంతరం వారం రోజుల్లో రైతులకు 11 నెంబర్లు గల ఫార్మర్ ఐడికార్డు వస్తుందని ఏఓతెలిపారు. అగళిమండలంలో పిఎంకిసాన్ పొందుతున్న వారు 5,115మంది ఉన్నారని అందులో ఫార్మర్ ఐడి కానివారు 1050 మంది ఉన్నారని అందులో కొంత మంది రైతులు మృతి చెందారని అలాంటి వారి వివరాలను సేకరించి ఉన్న సమస్యలను పరిష్కరించి వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. పిఎం కిసాన్ పొందుతున్న రైతుల అనంతరం ఇంకా మండలంలో 10వేల మంది రైతులకు ఫార్మర్ ఐడి చేయాల్సి ఉందని, వాటిని కూడా సత్వరమే పూర్తి చేస్తామని ఏఓ నాగరాజు తెలిపారు.

ప్రారంభం కాని ప్రభుత్వ భవనాలు పట్టించుకోని అధికార యంత్రాంగం

రొళ్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అర్ధాంతరంగా ఆగిన సచివాలయ భవన నిర్మాణం దృశ్యం

ప్రజలు మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రాకుండా నేరుగా గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు పొందే విధంగా గత వైసిపి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పల్లె పాలనకు శ్రీకారం చుట్టారు. భవన నిర్మాణ పనులు సైతం శరవేగంగా చేపట్టారు. ఈ క్రమంలో ఎన్నికలు రావడంతో కొన్ని గ్రామాల్లో భవనాలకు రంగులు వేయడం, మోళిక సదుపాయాలు, విద్యుత్ పనులు నిలిచిపోయాయి. రూ.లక్షలాది రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉండిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత పల్లె పండుగ పేరుతో హడావుడి చేశారు. కానీ శాశ్వతమైన భవనాలపై దృష్టి పెట్టలేదు. తుదిదశలో ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. రొళ్ల మండలంలో 11 సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు ఉన్నాయి. కొన్ని సచివాలయ భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. ఫలితంగా ప్రస్తుతం పాత పంచాయతీ కార్యాలయంలోనే ఇబ్బందుల మధ్య ఉద్యోగులు విధులు నిర్వర్తి స్తున్నారు. ఆధునిక వసతులతో నిర్మించిన భవనం అర్ధంతరంగా నిలిచిపోయిన వెల్నెస్ సెంటరు నిర్మాణం నాన్ని ప్రారంభిస్తే సౌకర్యంగా ఉంటుంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలను ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆం దుబాటులోకి తీసు కురావాలని ప్రజలు కోరుతున్నారు.

ఉల్లాసంగా సిద్ధేశ్వర స్వామి సిడిమానోత్సవం

ఉపవాస దీక్షతో పాల్గొన్న భక్తులు

అమరాపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సిడిమాను ఉత్సవ దృశ్యం, ఉత్సవ మూర్తి దృశ్యం

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సిడిమానుఉత్సవంలో ఉల్లాసంగా భక్తులు ఉపవాస దీక్షతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తిని దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ మరియు ఆలయ అర్చకులు ఊరేగింపుగా తీసుకొచ్చి సినిమాను సమీపంలో ఉన్న ఉత్సవమంటపంలో ప్రతిష్టాపన చేసి అనంతరం విశేష పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమావతితోపాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారాల ప్రకారం మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో అమరాపురం ఎస్సై వలి భాష, ఏఎస్ఐ లు రామాంజనేయులు, రమణ పోలీస్ సిబ్బందితో భక్తులను సిడిమాను ఎక్కించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, జయకుమార్, సర్పంచ్ తిప్పేస్వామి,తిప్పజ్జా, కృష్ణమూర్తి, ప్రకాష్, ఓంకార్ స్వామి, విజయ్ గౌడ్, గిరీష్, సిద్దేశ్, గొంచి కారు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

బత్తలపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో మండలంలోని మాల్యవంతం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు. ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకృష్ణారెడ్డి, పీడీ నాగరాజులు తెలిపారు. బుధవారం మండలంలోని మాల్యవంతం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అభినందనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 14, 15 తేదీలలో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 16 జిల్లాల నుంచి క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలలో శ్రీసత్యసాయి జిల్లా బాలికల విభాగం బాపట్ల జిల్లాపై విజయం సాధించి విన్నర్గా నిలిచిందన్నారు. ఇందులో మాల్యవంతం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినీలు సి. వైష్ణవి. కె.భవ్య, ఎస్.వైష్ణవి బాలికల విభాగంలో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. బాలుర విభాగంలో జి.గౌతమ్. బి. అరవింద్, ఆర్.సాయి. పి.కార్తీక్, ఎం. ముద్దుకృష్ణ, ఎం.పునీత్కుమార్లు జిల్లా జట్టులో పాల్గొని, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపినట్లు తెలిపారు. వీరికి అసోసియేషన్ అందించిన మెడల్స్, సర్టిఫికెట్లును హెచ్ఎం చెన్నకృష్ణారెడ్డి ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాం, ఉమాదేవి. శైలజ. ఆర్. ఉమాదేవి, పార్వతి. అరుణ, వెంకటరాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కుర్రాడు మెరిశాడు శభాష్ అభిషేక్

జేఈఈ మెయిన్స్ లో 99.99 పర్సంటేజ్‌తో ప్రతిభ

అభిషేక్

గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

గుంతకల్ రైల్వే డివిజన్ లో దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక ఐఐటి ఎన్ఐటి కళాశాలలో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టిఐ నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో గుంతకల్ కు చెందిన ఐ.అభిషేక్ కాంత్ 99.99 పర్సంటైల్ తో ప్రతిభ చాటాడు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.99 పర్సంటేజ్ సాధించి అభిషేక్ అందరినీ ఆకట్టుకున్నాడు. అభిషేక్ 1 తరగతి నుంచి 8 వ తరగతి వరకు గుంతకల్ పట్టణం నందు 9 వ తరగతి నుండి విజయవాడలో చదువు పూర్తి చేశాడు. వీరి తల్లిదండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తులు తల్లి టి. సరిత ఇసురాళ్లపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఫిజికల్ సైన్స్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి ఐ.రవికాంత్ గుంతకల్ రైల్వేలో అకౌంట్స్ విభాగంనందు సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేయుచున్నాడు. క్రమబద్ధమైన ప్రణాళిక నిరంతరమైన శ్రమ ఉపాధ్యాయుల సహాయంతో విజయాన్ని సాధించి నట్లువారు తెలిపారు. జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చాటిన అభిషేకు పలువురు అభినందించారు.

ధర్మవరం కోర్టులో బాంబు కలకలం...!

ఆర్డీఎక్స్ బాంబు పెట్టామంటు మెయిల్ సందేశం...!

అప్రమత్తమైన జడ్జీలు, న్యాయవాదులు,కక్షిదారులు...!

జాగిలాలతో పోలీసులు విస్తృత తనిఖీలు...!

గంటపాటు నిలిచిపోయిన కార్యకలాపాలు...!

ధర్మవరం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

తనిఖీలు నిర్వహిస్తున్న జాగిలాలు, బాంబ్ స్క్వాడ్

ధర్మవరం కోర్టులో ఆర్డీఎక్స్ బాంబు పెట్టినట్టు కోర్టుకు మెయిల్ రావడంతో ఒక్కసారిగా కలకలం రేపింది. దీంతో సీనియర్, జూనియర్ జడ్జీలు, న్యాయవాదులు, కక్షిదారులు బయటకు పరుగులు తీశారు. వన్ టౌన్ సీఐనాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలమేరకు... అనంతపురం జిల్లా కోర్టుకు ధర్మవరం కోర్టులో ఆర్డీఎక్స్ బాంబుపెట్టామని ఆ బాంబు 12.05 గంటలకు పేలుతుందని మెయిల్ రావడంతో జిల్లాకోర్టు నుంచి ధర్మవరం కోర్టు మెసెజ్ పంపారు. దీంతో అప్రమత్తమైన జడ్జీలు,న్యాయవాదులు, కక్షిదారులు బయటకు వచ్చారు. అనంతరం వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు సమాచారం ఇచ్చారు. దీంతో సీఐ సిబ్బందితో హుటాహుటిన కోర్టు వద్దకు చేరుకున్నారు. అక్కడ పరిస్థితిని గమనించి వెంటనే సత్యసాయిజిల్లా ఎస్పీసతీశ్ కుమార్, డీఎస్పీ హేమంత్ కుమార్ లకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఎస్పీ వెంటనే బాంబు స్క్వాడ్ టీమ్ ను, జాగిలాలు పంపారు. కోర్టు, కోర్టు పరిసర ప్రాంతాలలో పోలీసులు బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంటపాటు కోర్టు కార్యకలాపాలు నిలిచిపోయాయి. అయితే ఎలాంటి అనుమానాస్పద పేలుడు పదార్థాల ఆధారాలు లభించలేదని సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఎవరు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సీఐ పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నట్టు సీఐ వెల్లడించారు.

రైతుల గోడు కూటమి ప్రభుత్వానికి పట్టడంలేదు..!

-వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం ముందు వైఎస్సార్‌సీపీ ధర్నా

-పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్

ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఏఈవో భరత్‌రాజ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు ఎదురొ్కంటున్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని వైఎస్సార్ సీపీ నాయకులు మండిపడ్డారు. పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రధాన కార్యాలయం ముందు బైటాయించి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, మోపిడి సర్పంచ్ ఎం.సిద్దప్ప, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పార్టీ మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు, వైఎస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ వజ్రకరూరు మండల అధ్యక్షులు బి.సోమశేఖర్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు డిష్ సురేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు కళ్లాలు, మార్కెట్ యార్డు గోదాములకు తరలించి పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరకు పంటను అమ్మితే పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వీదేశాల నుంచి తక్కువ సుంకంతో దిగుమతి అవుతున్న పప్పుశెనగ కారణంగా గత మూడు రబీ సీజన్లుగా రాష్ట్రంలోని పప్పుశెనగ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పంట కోతలు పూర్తి అయి దాదాపు పక్షం రోజులు పూర్తి అయినా ఇప్పటివరకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి మార్గదర్శకాలు విడుదల చేసి పంట కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గంధరగోల పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అనేకమంది రైతులు పంటను కాపాడుకోవడానికి సరైన వసతులులేక దళారులకు పంటను విక్రయించి నష్టపోవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో పప్పుశెనగ పంట సాగుకాగా అందులో ఉరవకొండ వ్యవసాయ డివిజిన్ అగ్రభాగంలో ఉందన్నారు. ప్రభుత్వం క్వింటాల్ పప్పుశెనగకు 7,000 రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏఈవో భరత్‌రాజ్, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కౌడికి గోవిందు, ఎం.బసవరాజు, పచ్చిరవి, ఈశ్వర్‌బాబు, మహానంది, వద్దే ఆంజినేయులు, చిదానంద, సురేష్, శ్రీనివాసులు, రామన్న, రాజప్ప, హనుమంతు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొట్లూరు గ్రామం లో పొలంబడి పిలుస్తోంది..

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ మండల వ్యవసాయ అధికారి మున్తహా, రైతు సేవా కేంద్ర సిబ్బంది గొట్లూరు చెరువు కింద సాగు చేసిన వరి పంట పొలాలు పరిశీల్చిచి బుధవారం పొలంబడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది తెలిపారు. వరి పంటలో జంకు లోపం వలన ఆకులు ఎర్రగా మారడం గమనించడం జరిగింది. అలాగే ఆకు ముడత, పచ్చ పురుగు ఉధృతి గమనించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట పిలక ఆ దశలో ఉన్నది. జింకులోప నివారనకు రెండు గ్రాములు జింకు సల్ఫేట్ లీటర్ లీటరు నీటిలో కలిపి మూడు రోజుల వ్యవధిలో రెండు మూడుసార్లు పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది. అలాగే పచ్చ పురుగు నివారణకు రెండు ఎంఎల్ ప్రొఫినోపోస్ లీడర్ నీటికి కలుపుకొని ఎకరాకు 200 లీటర్ల ద్రావణం తయారుచేసుకొని పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం తప్పనిసరిగా రైతు సోదరులందరూ ఏ.పీ.ఎఫ్. ఆర్. నందు నమోదు చేసుకొవాల్సిందిగా సూచించడం జరిగింది. మరియు రైతు వివరాలుతిశితిలీళీ యాప్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అలాగే ఈ రబి సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు అందరూ పంట నమోదు చేసుకొని ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఆశాజ్యోతి, నాగార్జున పాల్గొనడం జరిగింది.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై కస్టోడియల్ ఆఫీసర్స్‌కు అవగాహన సదస్సు..

కమిషనర్‌తో జిల్లా అధికారులుతో వర్చువల్ విధానంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.

ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షల. నిర్వహణపై ఇంటర్మీడియట్ విద్యా విభాగం కమిషనర్ రజిత్ భాష తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో కస్టోడియల్ చీఫు సూపర్ ఇండియన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ కి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో పాటించవలసిన నియమ నిబంధనలు గురించి సత్యసాయి జిల్లా డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులకు వివరించారు జిల్లావ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఫస్ట్ ఇయర్ 11737 మంది విద్యార్థులు సెకండియర్ నందు 12112 మంది విద్యార్థులు పరీక్ష లు రాయనున్నారు పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులుతో కూడిన ఏర్పాట్లు చేయడం జరిగింది దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగింది పరీక్ష సమయానికి ఒక గంట ముందు పరీక్ష కేంద్రంలో ఉండాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రం లోకి అనుమతించబడుదని ఆయన అన్నారు.

రైతులు II అంకెల విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

- 28లోగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది - విలేఖరులతో ఉరవకొండ మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఏపీఎఫ్ఆర్ (ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్) పెండింగ్‌లో ఉన్న రైతులు 11 అంకెల విశిష్ట సంఖ్య కోసం రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఈనెల 28వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు సూచించారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 11 అంకెల విశిష్ట సంఖ్య లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, యూరియా, రాయితీ విత్తనాలు ఇతరత్రా సంక్షేమ పదకాల లబ్దిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఉరవకొండ మండలంలో 11 అంకెల విశిష్ట సంఖ్య లేని రైతులు 2,800 మంది వరకు ఉన్నారని వారి జాబితా విడుదల చేశారు. ఇందులో ఆమిద్యాలలో 559 మంది, బూదగవిలో 138 మంది, చిన్నముష్టూరులో 53 మంది, ఇంద్రావతిలో 88 మంది, లత్తవరంలో 65 మంది, మోపిడిలో 52 మంది, మైలారంపల్లిలో 150 మంది, నెరమెట్లలో 52 మంది, నింబగల్లులో 155 మంది, పెద్దముష్టూరులో 42మంది,పెద్దకౌకుంట్లలో 275మంది, పెన్నహోబిళంలోఒకరు, రాచర్లలో 46మంది, రాకెట్లలో 319 మంది, రాయంపల్లిలో 94 మంది, రేణుమాకులపల్లిలో 29 మంది, షేక్షానుపల్లిలో 62 మంది, ఉరవకొండలో 326 మంది, వెలిగొండలో 53 మంది, వ్యాసాపురంలో 84 మంది, వై.రాంపురంలో 156 మంది ఉన్నారని ఏవో వివరించారు.

ముస్లిం పేదలకు నిత్యావసరవస్తువుల పంపిణీ

గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని మదర్సా ఈ దరుల్ ఉలూమ్ ఫైజుల్ ఇస్లాం కార్యాలయంలో బుధవారం నిర్వాహకులు మహమ్మద్ అబ్దుల్‌హక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం పేద కుటుంబాలకు అనంతపురం దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్‌బాషా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లింలకు చేయూతగా విలువైన నిత్యావసర కిట్లను అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 3 వేల రూపాయలు విలువ చేసే కిట్లను 180 మందికి అందించారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సహాయ ఇంజనీర్ మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్‌సాబ్, హాజీ, షెక్షావలి, హఫీజ్, అబ్దుల్ కరీం, మౌలానా ముస్తాక్, రిజ్వాన్, ఖలీద్, వలి, నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు కోర్టులో బాంబు కలకలం..!!

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

గుంతకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజ

09ATP27_09ATP27.qxd 18-02-2026 PM 10:18 Page 1

రైల్వే ఉద్యోగస్తుల కష్టాలు.. రోడ్లు బాగు చేయండి మహాప్రభు..

డిఆర్ఎం కు వినతి

గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 18 ప్రభాత వార్త

అధ్వానంగా కాలనీకి వెళ్లే రోడ్డు

గుంతకల్ రైల్వే డివిజన్ లోని గుంతకల్ లోని పలు కాలనీలో రైల్వే క్వార్టర్స్‌లోని వెళ్ళు రహదారి దయనీయమైన స్థితిలో దర్శనమిస్తున్నాయి. శాంతినగర్ రైల్వే క్వార్టర్స్ కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి ఇళ్లకు వెళ్లాలంటే భయపడేలా రోడ్లుతయారయ్యాయి. ఆ రోడ్డు ప్రస్తుతం చాలా దిన స్థితిలో ఉంది వదులైన రాళ్లు, గుంతలు మరియు నీటి నిల్వలు మూళ్ళ పొదల్తో దర్శనమిస్తున్నాయి. వీటి వల్ల నివాసితులు తమ రోజువారీ రాకపోకల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరియు సిబ్బందికి ఇది అసౌకర్యాన్ని కలిగిస్తూ, ముఖ్యంగా రాత్రి వేళల్లో మూళ్ళ పొదల్లో పాములు, మరియు వర్షాకాలంలో ప్రమాదాల అవకాశాన్ని పెంచుతోంది. ప్రస్తుత పరిస్థితి నివాసితుల భద్రత మరియు సౌకర్యాన్ని ప్రభావితం చేయడంతో పాటు, క్వార్టర్స్ ప్రాంతానికి అసహ్యకరమైన రూపాన్ని కలిగిస్తోంది. కాబట్టి, సంబంధిత అధికారులు దయచేసి స్థలాన్ని పరిశీలించి, వీలైనంత త్వరగా రహదారి మరమ్మతులు మరియు నిర్వహణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అధికారులకు వేడుకుంటున్నారు.

సూపర్ 60 పరీక్షల్లో జిల్లా స్థాయికి గౌడనకుంట విద్యార్థులు

అమరాపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థుల దృశ్యం

మండల పరిధిలోని గౌడకుంట ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సూపర్ 60 పరీక్షల్లో డివిజనల్ లెవెల్ లో పాల్గొని ఎనిమిది మంది విద్యార్థినులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినులు వర్షిని, పంకజ, అర్చన, అమూల్య, వైష్ణవి, అక్షయ, లిఖిత, మధుమిత లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే సూపర్ 60 పరీక్షల్లో బాగా చదివి అందులో ఎంపిక కావాలని వారు కోరారు. విద్యార్థులు చదువుకునేందుకు సహకరించిన సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ వైర్లు తెగి కాలిన మామిడి చెట్లు

కాలిన మామిడి చెట్ల దృశ్యం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని నంజాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి మామిడి తోటలో ఉన్న11 కె.వి విద్యుత్ వైర్లు తెగి పక్కనే ఉన్న కంచకు మంటలు చెలరేగడంతో లక్ష్మీదేవికి చెందిన 30 మామిడి చెట్లు కాలినట్టు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ శివశంకర్

శెట్టూరు, ఫిబ్రవరి18ప్రభాతవార్త

చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓశివ శంకర్

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తడిపొడి చెత్తలను వేరు వేరుగా విభజించి ఎరువులనుతయారు చేయాలని సిబ్బందిని తెలిపారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం జడ్పీ సీఈఓ జీ.శివశంకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో కుటుంబగణన రెండు రోజులలో పూర్తి చేయాలని గ్రామంలో ప్రతీఇంటిలో చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టి స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలని సిబ్బందిని హెచ్చరించారు.అలాగే వ్యవసాయ వ్యర్థాలను కూడా సేకరించి ఏ గ్రామాలలో స్వచ్ఛ రథాలకు సంభందించిన వాహనాలను ఈ రోజులోపు పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ రఘురామరావ్ కుతెలియజేసారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగేశ్వర్ రావ్ ,ఎంపీడీఓ జిలానిభాషా, పంచాయితీకార్యదర్శి అరవింద్,గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్యశిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు

ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోయువతకు నైపుణ్యాధారిత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ చొరవతో స్థానిక ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలల్యోక్ల్ హబ్ ఏర్పాటుచేయడం జరిగిందని బీజేపీనేత హరీశ్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన కార్యక్రమమన్నారు. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పాలిటెక్నికల్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ కోర్సులను మార్చి2వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయన్నారు.కావున ఈ కోర్సులకు 10 తరగతి, ఇంటర్ పాసు, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా బీఏ/బీకాం, విద్యార్హత కలిగిన ఆసక్తిగల యువతీ యువకులు నమోదు చేసుకోవచ్చన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9182288465 నెంబర్కు లేదా పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదిం చవచ్చన్నారు.

రౌండ్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఎంఈఓ

అగళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రౌండ్ టెస్ట్ నిర్వహించగా అందులో 20 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని అందుకు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు ఆ పాఠశాలకు వెళ్లి ఆ విద్యార్థులకు ప్రత్యేకంగా 10వ తరగతి పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. ఎలా చదవాలి, ఏ విధంగా ప్రణాళిక రచించుకోవాలి, పరీక్షలో ఎలా ఉత్తీర్ణులు కావాలన్న విషయాలపై ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు విద్యార్థులకు తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గంలో 15వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం

తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో లాభసాటి వ్యవసాయంపై దిశానిర్దేశం

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కృషి విజ్ఞాన కేంద్రంలో సాగు చేసిన పంటలను పరిశీలిస్తున్న దృశ్యం,

అత్యల్ప వర్షపాతం మండలమైన కళ్యాణదుర్గంలో రైతులకు అనుకూలమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలను విస్తృతంగా అందించాలనే లక్ష్యంతో కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గంలో 15వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం. జాన్సన్ అధ్యక్షత వహించారు. అధ్యక్షులు డాక్టర్ జాన్సన్ మాట్లాడుతూ ప్రస్తుత జిల్లాలో ప్రధానంగా సాగు చేస్తున్న వేరుశనగతో పాటు కంది, ఆముదం, ఉద్యాన పంటలపై రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన శాస్త్రీయ సాంకేతికతను వివరించారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న శాస్త్రీయ పరిజ్ఞానం, గత సంవత్సరం నిర్వహించిన శాస్త్రీయ ప్రథమ శ్రేణి ప్రదర్శనలు, క్షేత్ర పరిశీలనల ఫలితాలను సమీక్షించారు. రాబోయే సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణను సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్. ముకుంద రావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం సాధ్యమని పేర్కొన్నారు. యంత్ర పరికరాల వినియోగంతో సమయాను కూల యాంత్రీకరణను అమలు చేసి కూలీల కొరతను అధిగమించాలని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే దిశగా రైతులను ప్రోత్సహించా లని శాస్త్రవేత్తలకు సూచించారు. అలాగే ఎస్ ఆర్ ఎమ్ టి టి ఐ గార్లదిన్నె డైరెక్టర్ పి.పి. రావు మాట్లాడుతూ, వ్యవసాయంలో ఆధునిక యంత్ర పరికరాల వినియోగం ద్వారా కూలీల కొరతను తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా కలుపు యాంత్రికరణ, పంట కోత యంత్రాల వినియోగంతో రైతులు సమర్థవంతమైన సాగును సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్.చంద్రాయుడు గత సంవత్సరం చేపట్టిన కార్యకలాపాలను సంక్షిప్తంగా వివరించి, రాబోయే సంవత్సరంలో అమలు చేయనున్న కార్యక్రమాలపై అధ్యక్షుల దృష్టికి తీసుకు వచ్చారు. ఇతర శాస్త్రవేత్తలు తమ తమ విభాగాల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, తక్కువ సమయంలో అధిక దిగుబడి, మెరుగైన రాబడులు సాధించేలా నూతన సాంకేతికతను రైతులకు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయపరిశోధన స్థానం రేగులకుంట హెడ్ డాక్టర్ విజయ శంకర్ బాబు, వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఎన్. మల్లేశ్వరి, ఏరువాక కేంద్రం పుట్టపర్తి సమన్వయకర్త డాక్టర్ రామసుబ్బ య్యతోపాటు వివిధపరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు, ఏడీఏలు, మండల స్థాయి అధికారులు, వివిధ కంపెనీల ఇన్‌పుట్ డీలర్లు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యుదయ రైతులు, ఆల్ ఇండియా రేడియో ప్రతినిధులు, ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయ వంతం చేశారు.

సమావేశంలో రైతులకు సూచనలను ఇస్తున్న శాస్త్రవేత్తలు

బాల్య వివాహాలు జరుగుతుంటే 1098కు సమాచారం అందించండి

- పెద్దముష్టూరులో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం

ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పెద్దముష్టూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి

బాల్య వివాహాలు బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే అడ్డుకొని 1098కు సమాచారం అందించాలని ఐసీడీఎస్ అధికారులు కోరారు. ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలోని ఉరవకొండ మండల పెద్దముష్టూరు గ్రామంలోని ఆర్డీటీ పాఠశాల ఆవరణంలో బుధవారం బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ నెట్యం సరస్వతి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నెట్యం సరస్వతి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనాగరికమని తద్వారా ముఖ్యంగా బాలికల చదువుకు ఆటంకం ఏర్పడి చిన్నవయసులోనే గర్భందాల్చి అనారోగ్యసమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆడబిడ్డలను బాగా చదివించాలని అప్పుడు వారు అన్ని రంగాల్లో రాణిస్తారని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రాజేశ్వరి మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అందరితో ప్రతీజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో అరుణ, పంచాయతీ కార్యదర్శి ఆసీర్‌బాబు, మహిళా సంరక్షణ అధికారి స్వాతి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతీజ్ఞ చేసిన మహిళలు

ఆధార్ సేవలను ఉపయోగించుకోండి

- మధూడిలో ఆధార్ కేంద్రం

అగళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆధార్ కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మధూడి బిసి బాలుర వసతి గృహం వద్ద ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆధార్ కార్డులకు సంబంధించిన బయోమెట్రిక్ అప్‌డేట్, ఐరిష్ స్కాన్, పేర్లలో మార్పులు, చేర్పులు, పుట్టిన తేది మార్పు, సెల్ నెంబర్ మార్పుతోపాటు కొత్తపిల్లలకు ఆధార్‌కార్డు తీయనున్నట్లు ఆపరేటర్ దేవరాజ్ తెలిపారు. కొత్త ఆధార్‌కార్డు ఇవ్వడానికి తగిన ఆధారాలతో ఆధార్ కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

సిడి మాను ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అమరాపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవం లో భాగంగా బుధవారం జరిగిన సిడిమాను ఉత్సవంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షతో సిడిమాను ఉత్సవంలో పాల్గొని అనంతరం సిద్ధేశ్వర స్వామికి విశేష పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు సర్పంచు తిప్పేస్వామి, మాజీ మండల డీలర్ల సంఘం అధ్యక్షుడుడీలర్ అమరాపురం శివకుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చిక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేగ్రామాన్ని ఆకస్మిక తనిఖీ-ఆర్డీఓ వసంత బాబు

శెట్టూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

మండల పరిధిలోని చింతర్లపల్లి రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను ఆర్డీఓ వసంత బాబు బుధవారం ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రీసర్వే లో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పక్కాగా రీసర్వే చేయాలని సిబ్బందిని ఆదేశించారు.రీసర్వే లో ఎటువంటి పొరపాట్లు జరిగిన మీరే భాధ్యులౌతారని అధికారులు ఒక బాధ్యతగా విధులు నిర్వహించాలని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ, డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, ఆర్ఐ గౌతమ్, విఆర్ఓ.తిప్పేస్వామి, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

మాయమాటలతో పలకరించి బంగారుచోరీ

ఐదు తులాల బంగారు,నాలుగు వేలు నగదు చోరీ

బత్తలపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బంగారాన్ని పోగొట్టుకున్న బాధిత మహిళ

మహిళ చేతికి ఉన్న హ్యాండ్ బ్యాగును మాయమాటలతో మరో బ్యాగులోకి మార్పించి అందులో ఉన్న ఐదుతులాల బంగారు,రూ 4000 నగదును అపహకరించిన సంఘటన మండల కేంద్రమైన బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం సాయంకాలం చోటుచేసుకుంది. బాధిత మహిళశకుంతలతెలిపిన వివరాలమేరకు ధర్మవరం పట్టణం శారదనగర్‌కు చెందిన శకుంతల తన వెంటలగేజ్ బ్యాగులతోపాటు బంగారు,నగదు కలిగిన హ్యాండ్‌బ్యాగ్‌తో కదిరిసమీపంలోని గొల్లపల్లికి వెళ్లడానికి బుధవారం సాయంకాలం బత్తలపల్లి కూడలిలో ఆటోలోనుండిదిగింది. లగేజ్ తీసుకొని కదిరి రోడ్డు వైపుగా బాధిత మహిళ నిలిచి ఉండగా మరో మహిళ అక్కడికి చేరుకొని హ్యాండ్ బ్యాగును జాగ్రత్తగాఉండమని హెచ్చరిస్తూనే హ్యాండ్‌బ్యాగ్‌ను మరోబ్యాగులో ఉంచుకు నేలా అప్రమత్తం చేస్తున్నట్టు నటించి హ్యాండ్ బ్యాగ్‌లోని ఐదు తులాల బంగారు 4000 నగదును చాకచక్యంగా తస్కరించినది. అపరిచిత మహిళ అటు వెళ్ళగానే హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా అప్పటికే బ్యాగులోని నగదు బంగారం చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించింది. కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలన చేస్తున్నారు. మహిళల కొరకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగిపోయి చోరీలు అధికంగా జరుగుతున్నాయని మహిళలే వాపోతున్నారు. నేడు బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ బంగారం విలువ దాదాపు రూ,ఆరు లక్షలు బాధిత మహిళ నష్టపోయినట్లు తెలుస్తోంది.

జియో టాకింగ్, మట్టి సేకరణ పై అవగాహన సదస్సు

అమరాపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తోటను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలో కాచికుంట, మద్దనకుంట, తమ్మడేవల్లి, కేశవరం, వలస తదితర గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం మడకశిర డివిజన్ అధికారి రమేష్ పర్యటించి సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందజేశారు. ముఖ్యంగా రైతుల పొలాల్లో మట్టి సేకరణ, మరియు జియో టాకింగ్ పై సిబ్బందికి వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని వలస గ్రామానికి చెందిన ఆదర్శ రైతు శివరుద్రప్ప ప్రకృతి వ్యవసాయం ద్వారా గత 8 సంవత్సరాలుగా సాగుచేసిన వక్క, తమలపాకు, మిరియాలు, అరటి పంటలను డివిజన్ అధికారి పరిశీలించారు. ఈనెల 20వ తేదీన గుంటూరు నుండి రైతు సాధికారిక సంస్థ నుండి అధికారుల బృందం విచ్చేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా శివరుద్రప్ప సాగుచేసిన పంటలను వీడియో చిత్రీకరణ చేసి ప్రపంచ దేశాలకు ప్రకృతి వ్యవసాయంపై తెలిసే విధంగా ప్రచారం చేయనున్నట్లు ఈ కార్యక్రమంలో ముఖ్య అధికారులు కూడా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ వన్, ఎఫ్ఎమ్ టీ లు దేవీరమ్మ, ప్రసన్న కుమార్, ఎల్ టు లు శ్రీనివాసులు, మరియు ఐ సి ఆర్ పి లు మేఘ శ్రీ, మంజమ్మ, టి ఐ సి ఆర్ పిలు భువన, ఎస్ నాగమణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

20 మంది పై బైండోవర్ కేసు నమోదు..

కొత్తచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.

తాసిల్దార్ ఎదుట ఇరు వర్గాలపై బైండోవర్ నమోదు చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు మండలంబండ్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నామాల పండగ విషయంలో రెండు వర్గాలు (చిన్న, పెద్ద మాదిగలు) ప్రతి ఏటా జరిగే కదిరిపౌర్ణమి సందర్భంగా నామాలు పెట్టుకొని విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం ఏర్పడడం వలన వారందరినీ ముందస్తు చర్యలో భాగంగా గ్రామంలో ఎటువంటి గొడవలు తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా ఐదు లక్షల రూపాయలు సొంత పూచికత్తుపై కొత్తచెరువుమండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బాలాంజనేయులు ఎదుట ఇరు వర్గాల ను హాజరపరిచి వారి మీద బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ జీఎం శంకర్ తెలిపారు

నేడు ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్..

మడకశిర టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మడకశిర మండలపరిధిలోని శ్రద్ధ స్కూల్ గ్రౌండ్స్ లో గురువారం ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ జరిపిస్తున్నామని శ్రద్ధ స్కూల్ ఛైర్మెన్ రాధాకృష్ణ తెలిపారు.ఈ టోర్నమెంట్ కు వచ్చిన విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సంవత్సరము మండలంలో గల స్కూల్స్ ను ఆహ్వానించడం జరిగినది అన్నారు. రాబోవు సంవత్సరం లో నియోజకవర్గం స్థాయి టోర్నమెంట్ జరుపబడును అని తెలియశారు.

బైండోవర్ కేసు నమోదు..

తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు ఫిబ్రవరి18 ప్రభాతవార్త.

కొత్తచెరువు మండలం, బండ్లపల్లి పంచాయతీ కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన కేసులప్ప గారి భాస్కర్ నాయుడు వయస్సు 29 సంవత్సరాలు తండ్రి ఆది కేశవ అను వ్యక్తిని గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలో భాగంగా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తాసిల్దార్ బాల ఆంజనేయులు ఎదుట హాజరు పరిచి ఐదు లక్షల రూపాయలు విలువచేసే సొంత కూచి క త్తుపై విడుదల చేయడం జరిగిందని సీఐ జీఎం శంకర్ తెలిపారు

క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌ల పరిశీలన

గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని గుత్తిలో పోలింగ్ బూత్‌లను బుధవారం టిడిపి అభ్యర్థులు పరిశీలించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ కొండన్న, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మలు పరిశీలించారు. గత ఎన్నికల్లో టిడిపి పార్టీకి మెజారిటీ వచ్చిన బూత్‌లు, తక్కువ మెజార్టీ వచ్చిన బూత్‌ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నివేదికను పార్టీ అధిష్టానానికి సమర్పిస్తామని ఈ సందర్భంగా పరిశీలకుల బృందం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కుల్లాయిచౌదరి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి ఇంటిలో చోరీ

చోరీ జరిగిన దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

గుత్తి ఆర్ఎస్ పట్టణంలోని రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న డీజిల్ షెడ్ టెక్నీషియన్ శ్రీనివాసులు ఇంటిలో చోరీ జరిగింది. గుర్తుతెలియని అగంతకులు లోనికి చొరబడి బీరువాలో ఉన్న 10 లక్షల రూపాయల విలువైన ఏడు తులాలబంగారుఆభరణాలు చోరీచేశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

21న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఐసిడిఎస్ గుత్తి ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 21న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జ్ సిడిపిఓ ఎల్లమ్మ తెలిపారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరగనున్న ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు తమ అర్హత పత్రాలతో హాజరుకావాలని ఆమె సూచించారు.

పర్యాటకశాఖ ఉత్సవాల్లో టూరిజంశాఖ డైరెక్టర్ జయప్ప

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పర్యాటక ఉత్సవాల్లో పాల్గొన్న జయప్ప

పర్యాటకశాఖ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు శ్రీసత్యసాయి జిల్లా నుండి రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి టూరిజం శాఖ అభివృద్ధిపై చైర్మన్, సహ డైరెక్టర్లతో కలిసి చర్చించారు. అనంతరం జరిగిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

నేడు హేమావతి సిద్ధేశ్వర స్వామి చిన్న రథోత్సవం

అమరాపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన హేమావతి హేంజేరుసిద్ధేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు గురువారం చిన్న రథోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ , నూతన చిన్న రథోత్సవ నిర్మాణదాత కర్ణాటక రాష్ట్రం దొడ్డహులికుంటే గ్రామానికి చెందిన బిఈ బిస్కమ్ నిర్దేశకులు హెచ్ఓ శ్రీరామేగౌడ్, సిద్దయ్య గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న రథోత్సవ వేడుకల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదిత

19-02pg10.qxd:19-02pg10.qxd 19/02/26 10:50 PM Page 1

రంజీ ట్రోఫీ ఫైనల్‌కు జమ్మూ కాశ్మీర్

6 వికెట్లు తేడాతో బెంగాల్ ఓటమి

న్యూఢిల్లీ: బెంగాల్‌ను ఓడించి జమ్మూ కాశ్మీర్ తొలి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం బెంగాల్ క్రికెట్ అకాడమీ మైదానంలో జరిగిన సెమీఫైనల్‌లో నాలుగో రోజు బెంగాల్‌పై 6 వికెట్ల తేడాతో జమ్మూ కాశ్మీర్ విజయం సాధించింది. సీమ్‌బౌలింగ్ ఆల్ రౌండర్ ఔకిబ్ నబీ మరోసారి అవకాశాన్ని అందిపుచ్చుకుని సునీల్ కుమార్ తో కలిసి 4 వికెట్లు పడగొట్టాడు. బెంగాల్ తన రెండవ ఇన్నింగ్స్‌లో 99 పరుగులకే ఆలౌటైంది. గెలవడానికి 126 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన జమ్మూ కాశ్మీర్ 34.4 ఓవర్లలోనే ఛేదించింది. వంశజ్ శర్మ, అబ్దుల్ సమద్ వరుసగా 43 మరియు 30 పరుగులతో అజేయంగా నిలిచారు. మహమ్మద్ షమీ, ఆకాష్ దీప్ త్వరగానే గోల్ చేసి శుభమ్ పుండిర్ (27), కెప్టెన్ పరాస్ డోగ్రా (తొమ్మిది)లను అవుట్ చేశారు. కానీ సమద్ ఎదురుదాడి, షాబాజ్ అహ్మద్ బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్సర్లు బాదడంతో జమ్మూ కాశ్మీర్ తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. సూరజ్ సింధు జైస్వాల్ మూడు బౌండరీలు కొట్టిన తర్వాత, శర్మ ముఖేష్ కుమార్ సిక్స్ కొట్టి విజయాన్ని నమోదు చేశాడు. కాగా ఈ నెల 24 నుండి 28 వరకు జరిగే టైటిల్ పోరులో జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు కర్ణాటకతో తలపడనుంది.

టి20 వరల్డ్ కప్: దక్షిణాఫ్రికా ఘన విజయం

టోర్నీ నుండి యుఎఇ ఔట్

న్యూఢిల్లీ: యూఏఈతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్ (36), ర్యాన్ రికెల్టన్ (30), ఐడెన్ మార్‌క్రమ్ (28) రాణించారు. యూఏఈ బౌలర్లలో హైదర్ అలీ, జవాదుల్లా, అర్ఫాన్, ఫారుఖ్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన యూఏఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. దీంతో దక్షిణాఫ్రికా ముందు 123 పరుగుల లక్ష్యం నిలిచింది. యూఏఈ బ్యాటర్లలో అలీషన్ షరాపు (45; 38 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కెప్టెన్ ముహమ్మద్ వసీం (22; 12 బంతుల్లో 4 ఫోర్లు) వేగంగా ఆడాడు. ఆర్యన్ష్ శర్మ (13), ముహమ్మద్ అర్ఫాన్ (11) మినహా మిగిలిన వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బాష్ మూడు వికెట్లు పడగొట్టాడు. అన్రిచ్ నోర్జే రెండు వికెట్లు తీశాడు. జార్జ్ లిండే ఓ వికెట్ సాధించాడు.

న్యూఢిల్లీ: భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవలి ఫామ్ ఆందోళనలు ఉన్నప్పటికీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని నిలుపుకున్నాడు, వికెట్ కీపర్‌బ్యాటర్ ఇషాన్ కిషన్ తాజా ర్యాంకింగ్స్ టాప్ 10లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ ఇప్పటివరకు మంచి ప్రదర్శన చేయలేదు అయినా ఈ యువ ఓపెనర్ బ్యాటింగ్‌లో తన ఆధిక్యాన్ని నిలబెట్టుకోగలిగాడు. అలాగే టీ20 ప్రపంచ కప్‌లో వరుసగా రెండో హాఫ్ సెంచరీ సాధించిన ఇషాన్, కేవలం 40 బంతుల్లో 77 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న తర్వాత 17 స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానంలో నిలిచాడు. కాండీలో ఆస్ట్రేలియాపై అద్భుతమైన సెంచరీ సాధించిన తర్వాత శ్రీలంక హార్డ్ హిట్టర్ పాతుమ్ నిస్సాంక మూడు స్థానాలు ఎగబాకి బ్యాటర్ల జాబితాలో మూడవ స్థానానికి చేరుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో మంచి ఇన్నింగ్స్‌లు ఆడటంతో దక్షిణాఫ్రికా ద్వయం ర్యాన్ రికెల్టన్ (22 స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి), ఐడెన్ మార్క్రామ్ (ఆరు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి), అమెరికాకు చెందిన సాయితేజా ముక్కమల్లా (16 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి), ఇంగ్లాండ్ యువ ఆటగాడు జాకబ్ బెథెల్ (22 స్థానాలు ఎగబాకి 32వ స్థానానికి) బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపరచుకున్నాడు. ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో పాకిస్తాన్‌కు చెందిన సైమ్ అయూబ్ మరోసారి అగ్రస్థానానికి ఎగబాకాడు. బౌలర్ ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక స్థానం మెరుగుపడి మొత్తం మీద రెండవ స్థానానికి చేరుకుని, భారత ప్రత్యర్థి వరుణ్ చక్రవర్తికి దగ్గరగా ఉన్నాడు. టి20 ప్రపంచకప్‌లో వరుసగా మూడు వికెట్లు తీసిన జింబాబ్వే పేసర్ బ్రాడ్ ఎవాన్స్ 10 స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నారు, భారత జత అక్షర్ పటేల్ (నాలుగు స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి), జస్ప్రీత్ బుమ్రా (ఆరు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి), ఐర్లాండ్ స్పిన్నర్ మాథ్యూ హంఫ్రీస్ (23 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి) కూడా ఉన్నారు.

ఢిల్లీ ఓపెన్‌లో.. దూసుకుపోతున్న సుమిత్

న్యూఢిల్లీ: 2026 ఢిల్లీ ఓపెన్ ఎటిపి 75 ఛాలెంజర్ ఈవెంట్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు సుమిత్ నాగల్ పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. ప్రపంచ ర్యాంక్‌లో 297వ స్థానంలో ఉన్న నాగల్, మొదటి సెట్ ప్రారంభ గేమ్‌లో స్పెయిన్‌కు చెందిన డేవిడ్ జోర్డా సాంచిస్‌ను అధిగమించి 6-3తో తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. రెండవ సెట్ మరింత పోటీతత్వాన్ని నిరూపించింది, 11వ గేమ్‌లో భారత ఆటగాడు నిర్ణయాత్మక బ్రేక్ సాధించే వరకు ఇద్దరు ఆటగాళ్లు సర్వీస్‌ను నిలుపుకున్నారు. ఒక గంటా 27 నిమిషాల్లో 6-3, 7-5తో మ్యాచ్‌ను ముగించాడు. టోర్నమెంట్ చరిత్రలో ఏకైక హోమ్ సింగిల్స్ ఛాంపియన్‌గా నిలిచిన సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్ తర్వాత ఢిల్లీ ఓపెన్‌లో తొలి భారత సింగిల్స్ విజేతగా నిలిచేందుకు నాగల్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన టాప్ సీడ్ డేన్ స్వీనీ తన ప్రారంభ రౌండ్ మ్యాచ్‌లో కజకిస్తాన్‌కు చెందిన బీబిట్ జుగాయేవ్ చేతిలో ఓడిపోవడం పెద్ద సంచలనం సృష్టించింది. ప్రపంచ ర్యాంక్‌లో 292వ స్థానంలో ఉన్న జుకోయేవ్, ఒక సెట్ పరాజయం తర్వాత టాప్ సీడ్ మరియు ప్రపంచ 134వ స్థానంలో ఉన్న డేన్ స్వీనీని 6-7 (6), 6-2, 6-2తో ఓడించాడు.

ఖతార్ ఓపెన్‌లో సత్తా చాటుతున్న అల్కరాజ్

న్యూఢిల్లీ: ఖతార్ ఓపెన్ 2026లో కార్లోస్ అల్కరాజ్ సత్తా చాటుతున్నాడు. తొలి రౌండ్‌లో ఆర్థర్ రిండర్‌క్నెచ్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయం తర్వాత కార్లోస్ అల్కరాజ్ తిరిగి ఖతార్ ఓపెన్‌లో దూసుకుపోతున్నాడు. మెల్‌బోర్న్‌లో విజయంతో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచిన అల్కరాజ్, 30వ ర్యాంక్‌లో ఉన్న రిండర్‌క్నెచ్‌ను రెండు సెట్లలో ఓడించాడు. ఐదవ గేమ్‌లో బ్రేక్ చేసిన తర్వాత అల్కరాజ్ మొదటి సెట్‌ను కైవసం చేసుకున్నాడు. కానీ రిండర్‌క్నెచ్ నుండి గట్టి ప్రతిఘటనను ఎదుర్కొన్నాడు, అతను మ్యాచ్‌లో తన మొదటి బ్రేక్ పాయింట్లను సాధించాడు, టాప్ సీడ్ రెండవ సెట్‌లో టైబ్రేక్‌తో వత్తిడి తీసుకొచ్చాడు. టైబ్రేక్‌లో మ్యాచ్ పాయింట్ వద్ద ఫోర్‌హ్యాండ్‌ను బద్దలు కొట్టి విజయంతో ముగించాడు. ఇక అల్కరాజ్ ప్రధాన ప్రత్యర్థి జానిక్ సిన్నర్ డ్రాలో మరో వైపు ఉన్నాడు. డచ్‌కు చెందిన జెస్పర్ డి జోంగ్‌పై 6-4, 6-3 తేడాతో విజయం సాధించి రుబ్లెవ్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. జపాన్‌కు చెందిన షింటారో మోచిజుకిని ఓడించడానికి ఏడో సీడ్ ఖచనోవ్‌కు మూడు సెట్లు అవసరం కాగా, స్టెఫానోస్ సిట్సిపాస్ ట్యునీషియా వైల్డ్ కార్డ్ మోయెజ్ ఎచార్గుయ్‌ను ఓడించాడు.

పాకిస్థాన్ సంచలన విజయం

102 పరుగులతో నమీబియా ఓటమి

న్యూఢిల్లీ: పొట్టి ప్రపంచకప్‌లో భారత జట్టు చేతిలో కంగుతిన్న పాకిస్థాన్ నాకౌట్ ఆశల్ని నిలబెట్టుకుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో నమీబియాపై భారీ స్కోర్ చేసిన పాక్ సునాయస విజయంతో సూపర్ 8కు దూసుకెళ్లింది. ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(100) మెరుపు సెంచరీకి మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీఖ్(416) మ్యాజిక్ తోడవ్వగా 102 పరుగుల తేడాతో నమీబియాను మట్టికరిపించింది. 200 పరుగుల ఛేదనలో పసికూనను పడగొట్టింది. పాక్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న నమీబియా భారీ ఛేదనలో ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. టీమిండియాపై సున్నాకై ఔటైన ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(100 :58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు) నమీబియాపై చెలరేగిపోయాడు. సయూం ఆయూబ్(14) విఫలమైనా, దూకుడే మంత్రగా బౌండరీలతో విధ్వంసం సృష్టించాడు ఫర్హాన్. చివరి ఓవర్ వరకూ నిలబడి సెంచరీతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. సల్మాన్ అఘా(38), షాదాబ్ ఖాన్(36 నాటౌట్)లు సైతం రాణించగా 3 వికెట్ల నష్టానికి పాక్ నిర్ణీత ఓవర్లలో 199 పరుగులు చేసింది. వరల్డ్‌కప్ చరిత్రలో మూడో అత్యధిక స్కోర్‌తో నమీబియాకు సవాల్ విసిరింది సల్మాన్ అఘా సేన. ఇక నమీబియా ఓపెనర్లు లౌరెన్ స్టీన్‌కాంప్(23), జన్ ఫ్రైలింక్(9)లు దూకుడగా ఆడారు. కానీ, సల్మాన్ మిర్జా ఈ జోడీని బ్రేక్చ్చాడు. ఆ తర్వాత బంతి అందుకున్న ఉస్మాన్ తారీఖ్(416), షాదాబ్ ఖాన్(319)లు వికెట్ల వేటతో ప్రత్యర్థి బ్యాటర్లను హడలెత్తించారు. వీరిద్దరి విజృంభణతో అలెగ్జాండర్ వొల్స్‌చెంక్(20) మినహా మిడిలార్డర్‌లో ఏ ఒక్కరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివరి బ్యాటర్‌ను తారీఖ్ ఔట్ చేయగా నమీబియా 97 పరుగులకే ఆలౌటయ్యింది. దాంతో 102 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన పాక్ సూపర్ 8కు క్వాలిఫై అయింది.

మార్కెట్‌లోకి మూడు ఐపిఒలు

23 నుంచే బిడ్డింగ్

ముంబయి, ఫిబ్రవరి 18: మార్కెట్‌లోకి ఈనెల 23వ తేదీ మూడుఐపిఒలు రాబోతున్నాయి.క్లీన్‌మాక్స్ సంస్థ 3100 కోట్ల సమీకరణకు ఐపిఒకు వస్తుంటే మొబిలైజ్ యాప్ కూడా 23నే ఐపిఒకకు వస్తోంది. అదేవిధంగా శ్రీరామ్ ట్విస్టెక్స్ ఐపిఒ కూడా ఈనెల 23వ తేదీనే రానున్నది. క్లీన్‌మాక్స్ సంస్థ ఇష్యూధరలను రూ.1000 నుంచి రూ.1053గా నిర్ణయించారు. మొత్తం కంపెనీ విలువలు 12,325 కోట్లుగా అంచనావేసారు. యాంకర్ ఇన్వెస్టర్లకు 20వ తేదీనుంచే బిడ్డింగ్ తెరుస్తారు. రూ.1200 కోట్లమేర నిధులసమీకరణకు షేర్లు జారీచేస్తారు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద 1900 కోట్లు ప్రమోటర్లు కూడా వాటా జారీ ఉంటుందని క్లీన్‌మ్యాక్స్ తెలిపింది. ఐపిఒ సైజును 5200 కోట్లనుంచి కొంతమేర తగ్గించి 1200 కోట్లకే పరిమితంచేసింది. అదేవిధంగా మొబిలైజ్ యాప్ ఐపిఒ కూడా 23వ తేదీనే ఓపెన్ అవుతోంది. కంపెనీ 20.10 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. తాజాగా 2.5 మిలియన్ల షేర్లనుజారీచేస్తోంది. ఇష్యూర రూ.75 నుంచి రూ.80వరకూ నిర్ణయించింది. లాట్ ఇనిషియల్‌సైజ్ 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ 2.56 లక్షలు రెండు స్లాట్‌లకు బిడ్ వేయాల్సి ఉంటుంది. అంటే కనీసం 3200 షేర్లు కొనుగోలుచేయాలి. ఇక శ్రీరామ్ ట్విస్టెక్స్ సోమవారంనుంచి బిడ్డింగ్ ఓపెన్ అవుతుంది. కాటన్ నూలు ఉత్పత్తి సంస్థ అయిన ట్విస్టెక్స్ 110.24 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఇందుకోసం 10.6 మిలియన్‌ల షేర్లను జారీచేస్తోంది. ఇష్యూధర రూ.95 నుంచి రూ.104గా కొనసాగుతోంది.

నాలెడ్జ్

ఎఐలో దూసుకు పోతున్న భారత్

మీడియాతో సుందర్ పిచాయ్ చిట్‌చాట్

కాలిఫోర్నియా, ఫిబ్రవరి 18: గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ భారత్ లో జరుగుతున్న అంతర్జాతీయ ఏఐ సదస్సు సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏఐ సమ్మిట్ సందర్భంగా మన మీడియాతో ఆయన కాలిఫోర్నియా నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ భారత్ తో గూగుల్ భవిష్యత్ భాగస్వామ్యం గురించి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది. ఏఐ వినియోగంతో మరికొన్నేళ్లలో భారత్ మరింత ముందుకు వెళ్తుందని నేను నమ్ముతున్నాను. అందుకే ఇండియాతో భాగస్వామిగా ఉండాలనే స్పష్టమైన ఆశయంతో ఉన్నాం. భారత్ లో మౌలిక సదుపాయాలు, స్థిరమైన పెట్టుబడులు, డేటా సెంటర్ల ఏర్పాటు, స్థానిక భాగస్వాములతో పరిశోధనలు, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంపై గూగుల్ దృష్టి సారిస్తోంది.

భారత్ లో క్లౌడ్ రీజియన్ స్థాపన కోసం రిలయన్స్ జియోతో కలిసి పనిచేస్తున్నాం. రాజస్థాన్ లో 150 మెగావాట్ల పునరుత్పాదక ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. అదానీ, క్లీన్‌మాక్స్ వంటి సంస్థల భాగస్వామ్యంతో డేటా సెంటర్ల విస్తరణ జరుగుతోంది. భారత వినియోగదారుల కోసం ఏఐ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. ఏఐ సదస్సు కోసం భారత్ కు రావడం తనకు చాలా సంతోషంగా ఉందని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఏఐ సమ్మిట్ లో ఆయన ప్రసంగించనున్నారు.

లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

ఐటి ఒత్తిళ్లున్నా బ్యాంకింగ్ మెటల్ ఎఫ్ఎంసిజిల మద్దతు

ముంబయి, ఫిబ్రవరి 18: ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, మెటల్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కొనుగోళ్లు భారీగా పెరిగి మార్కెట్లకు అండగా నిలిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 283 పాయింట్లు పెరిగి 83,734 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 93 పాయింట్లు లాభపడి 25,819 వద్ద నిలిచింది. నిఫ్టీ లాభాల్లో ముగియడం ఇది వరుసగా మూడో సెషన్ కావడంవిశేషం. రంగాల వారీగా నిఫ్టీ ఐటీ సూచీ 1.23 శాతం నష్టపోగా, మిగిలిన అన్ని సూచీలు గ్రీన్ మార్క్‌లో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు వరుసగా 1.21 శాతం, 1.33 శాతం, 1.31 శాతం చొప్పున లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లు కూడా సూచీలకు అనుగుణంగానే రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.50 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.54 శాతం లాభపడ్డాయి. ఉదయం సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత బలమైన రికవరీ కనబరిచాయి. సెన్సెక్స్ తన కనిష్ట స్థాయి అయిన 83,206 నుంచి 585 పాయింట్లకు పైగా పుంజుకుంది. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (డీఐఐ) నుంచి పెట్టుబడులు నిలకడగా కొనసాగడం మార్కెట్లకు బలమైన మద్దతు ఇచ్చినట్లు అంచనా. దేశీయ వృద్ధి అవకాశాలపై ఉన్న సానుకూల దృక్పథంతో సెంటిమెంట్ బలంగానే ఉందని వారు తెలిపారు. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 2 పైసలు స్వల్పంగా బలహీనపడి 90.66 వద్ద ట్రేడ్ అయింది. బీఎస్ఈలో 2,110 షేర్లు లాభపడగా, 1,916 షేర్లు నష్టపోయాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఏప్రిల్‌రెండునాటి సెటిల్‌మెంట్లు 0.74శాం లాభపడి రూ.1,52,541గా ముగిసాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు 41 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 67.83 డాలర్లుగా కొనసాగింది.

రూ.2 లక్షలకోట్లకు టెక్నాలజీ మార్కెట్‌క్యాప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: భారత్ వచ్చే దశాబ్దంలోపు టెక్నాలజీరంగంలో రెండులక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువలకు పెరుగుతుందని భారీ కంపెనీలు వస్తున్నాయని, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని వెంచర్‌క్యాపిటల్‌సంస్థ యాక్సెల్ వెల్లడించింది. ఎఐ ఇంపాక్ట్ సదస్సులో మాట్లాడుతూ యాక్సెల్ భాగస్వామి ప్రయాంక్ స్వరూప్ మాట్లాడుతూ టెక్నాలజీ కంపెనీలుప్రస్తుతం నాలుగునుంచి ఐదుశాం మాత్రమే వాటాతో ఉన్నాయని, భారత్ మొత్తం కంపెనీల మార్కెట్ మూలధన విలువల్లో అతితక్కువ వాటాతో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ వాటా వచ్చే పదేళ్లలో 15 నుంచి 20శాతానికి పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరంగా భారత్‌మరింత ముందుకు వెళుతున్న క్రమంలోరానున్న కాలంలో 100 బిలియన్ డాలర్లమేర కంపెనీలు వస్తాయని స్వరూప్ అంచనావేసారు. టెక్నాలజీ రంగంలో పెట్టుబడులకు ఇదే మంచి అవకాశమని, ఇటు భారత్‌కు అటుప్రపంచానికిసైతం పెట్టుబడుల్లో టెక్నాలజీరంగం ఇపుడు కీలకం అవుతుందని అంచనావేసారు. ఎఐఅనేది ఇపుడుకీలకంగా మారిందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. స్టార్టప్‌లు బిల్డ్‌ఫర్‌భారత్‌గా ముందుకురావాలని, అందుబాటు స్థాయిలోపరిష్కారాలు చూపించాల్సి ఉంటుందన్నారు.హెల్త్‌కేర్, విద్యారంగంలో ప్రతి ఒక్కరికీ వ్యయ భారం తగ్గించాల్సిన అవసరం ఉందని, అందువల్లనే ఈ రంగాల బిజినెస్‌లలో తాము పెట్టుబడులుపెడుతున్నట్లు యాక్సెల్‌భాగస్వామి అన్నారు. హెల్త్‌కేర్, విద్య, ఫైనాన్షియల్‌ప్లానింగ్ ఇపుడు కీలకంగా మారాయన్నారు. ఎఐ సాయంతో ఈ రంగాలేకాకుండా అనేక రంగాల్లో ప్రతిభా వంతులు కావచ్చని ఆయన అన్నారు.

నవీముంబయి ఎయిర్‌పోర్టులో ఫెడెక్స్ గ్లోబల్ కార్గో హబ్

ముంబయి, ఫిబ్రవరి 18: గ్లోబల్ ఎయిర్ లాజిస్టిక్స్ సంస్థ ఫెడెక్స్ నవీముంబయి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఎయిర్‌కార్గోను ఏర్పాటుచేస్తోంది. ఇందుకోసం రూ.2500 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లుప్రకటించింది. ఈ కొత్త కార్గో హబ్‌ను ఆదాని ఎయిర్‌పోర్టు హోల్డింగ్స్‌తో కలిసి నిర్వహిస్తోంది. వచ్చే రెండేళ్లపాటు అత్యాధునిక కార్డో నిర్వహణ వ్యవస్థను ఫెడెక్స్ నిర్వహిస్తుంది. ఎయిర్‌పోర్టు ఆవరణలో దీర్ఘకాలిక పెట్టుబడులు 250 మిలియన్ డాలర్లకుసైతం పెరుగుతుందని, మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ గ్లోబల్ కార్గో హబ్ డిజైన్‌చేసినట్లు తెలిపారు. దీనితోభారత్‌ను ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, యూరోప్, అమెరికాలకు కనెక్టివిటీ మరింతపెరుగుతుందని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌రాజ్ సుబ్రహ్మణియన్ అన్నారు. అలాగే ప్రపంచానికి లాజిస్టిక్స్ గేట్‌వేగా కూడా నవీముంబయి ఫెడెక్స్ కార్గోహబ్ పనిచేస్తుందన్నారు. ఆదాని ఎయిర్‌పోర్టు హోల్డింగ్స్ డైరెక్టర్ జీత్ ఆదాని మాట్లాడుతూ కొత్తఎయిర్‌పోర్టులో సమీకృతమౌలిక వనరులన్నింటినీకల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమభారత్ అంతర్జాజీయ ట్రేడ్ కారిడార్‌ను పటిష్టంచేసి మల్టీమోడల్ కనెక్టివిటీని కలిగి ఉంటుందని, దీనివల్ల ఆరువేలకుపైగా ప్రత్యక్ష పరోక్ష ఉపాధి లభిస్తుందన్నారు. లాజిస్టిక్స్, గోదాములు, రవాణా ఇతర అనుబంధ సేవల్లోఉపాధి మరింతపెరుగుతుందన్నారు. ప్రస్తుతం 0.5 మిలియన్ టన్నులు సాలీనా కార్గో నిర్వహణ జరుగుతోందని కొత్త హబ్‌తో సుమారు 3.2 మిలియన్ టన్నులకు పెరుగుతుందని ఫెడెక్స్ చీఫ్ తెలిపారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.